నాలుగు పేజీలు ఐ.జి. 0-1-0

గోలకొండపత్రిక
సంవత్సర చందా ఐ.జి. రు. 25-0-0
ఆరుమాసముల చందా „ „ 13-0-0
మూడు మాసముల „ „ „ 6-12-0

మూడు మాసములకు తక్కువ చందా తీసికొనబడదు.

మేనేజరు

గోలకొండపత్రిక

తెలంగాణమునుండి వెలువడు ఏకైక జాతీయ దినపత్రిక
ఫోన్ నెం. 4280

స్థాపితము 1925
రిజిష్టర్డు నెం. 45

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

సంపుటము 7
సంచిక 131

హైదరాబాద్ 8-6-54 మంగళవారం

102131

నేపాల్ పార్లమెంటు ప్రారంభం

ఖాట్మండ్, జూన్ 7

నేపాల్ పార్లమెంటు (నలహాకొరకు సభ) నేడు కింగ్ త్రిభువన్‌చే ప్రారంభింపబడింది. ఇందులో 125 మంది సభ్యులున్నారు. త్రిభువన్ అనారోగ్యంవల్ల స్వయంగా రాలేదు. ఆయన ప్రారంభోపన్యాసాన్ని క్రౌన్‌ప్రిన్స్ చదివారు. ఇతర దేశాలతో సుహృద్భావం ఏ కూటమితోను సంబంధముంచుకోకపోవడం, నేపాల్ స్వతంత్ర ప్రతిపత్తి, కాపాడుకోడం త్రిభువన్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు. నేపాల్‌కు ఫ్రాన్స్, బ్రిటన్, ఇండియా, అమెరికా, చైనాలతో సుహృత్సంబంధాలున్నట్లు త్రిభువన్ పేర్కొన్నారు.

తెలుగుప్రాంత భవిష్యత్తుపై తెలంగాణ డెలిగేట్ల చర్చలు

విశాలాంధ్రకై వి. బి. రాజు, రెండు తెలుగురాష్ట్రాలకై డా॥ చెన్నారెడ్డిగార్ల తీర్మానాల ప్రతిపాదన

హైదరాబాద్, జూన్ 7

హైదరాబాదు రాష్ట్ర విభజనానంతరం మిగిలే తెలుగు ప్రాంతాల భవిష్యత్తునుగురించి నిర్ణయంతీసుకొనేందుకు యీ సాయంత్రం పి. సి. సి. తెలంగాణ ప్రతినిధుల సమావేశమై రాత్రి చాలాసేపటివరకు చర్చలుజరిపి అనిర్ణీతంగా రేపు ఉదయానికి చర్చలు వాయిదావేశారు. ఈ సమావేశంలో విశాలాంధ్రనిర్మాణాన్నికోరుతూ శ్రీ వి. బి. రాజు, రెండు తెలుగురాష్ట్రాల ఏర్పాటునుకోరుతూ శ్రీ ఎం. చెన్నారెడ్డిగార్లు తీర్మానాలు ప్రతిపాదించారు.

ఈ రెండు తీర్మానాలమీద ప్రతిపాదకులు తమ తమ దృక్పథాల్ని వివరిస్తూ ఉపన్యసించారు. రేపుదయం 8 గంటలకు గాంధీభవన్‌లో తిరిగి తెలంగాణ ప్రతినిధులు సమావేశమై నిర్ణయం తీసుకుంటారు. రాష్ట్రవిభజన విషయంలో అందరికీ ఏకాభిప్రాయమే ఉందనీ ఇక విశాలాంధ్రమా, రెండు తెలుగురాష్ట్రాలా అనువిషయమే తేల్చాలనీ ఒక ప్రతినిధిఅన్నారు.

కాంగ్రెస్ నియమావళి ప్రకారము ప్రాంతీయసమావేశాలుపెట్టే అనుమతి లేనందున యీ సమావేశం నియమబద్ధమైనదేనాఅని శ్రీ పి. పుల్లారెడ్డి ఒక పాయింటాఫ్ ఆర్డర్‌ను లేపగా పి. సి. సి. కార్యవర్గానికి అలా సమావేశాలుజరిపేహక్కు అధికారముందని అధ్యక్షుడు దాన్ని త్రోసివేశారు.

నేటి సమావేశానికి 107 గురుప్రతినిధులకు 50 మంది హాజరయ్యారు. ఎం. పి. లు శాసనసభా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గసభ్యులుకూడా హాజరయ్యారు. పి. సి. సి. కార్యదర్శి శ్రీ పుల్లప్పలోయార్ సమావేశానికి అధ్యక్షతవహించారు.

శ్రీ వి. బి. రాజు తన విశాలాంధ్ర తీర్మానంపై ప్రసంగిస్తూ అన్ని తెలుగు ప్రాంతాలను ఒక పరిపాలనాధికారం క్రిందకు తేవడంవల్ల ఆర్థికాభివృద్ధి సాధింపబడగలదనీ తెలంగాణలోని ఖనిజసంపత్తిని ఆంధ్ర రాష్ట్రంలోని డెల్టా భూసారాన్ని వినియోగించుకొని నిరుద్యోగాన్ని దారిద్ర్యాన్ని పారద్రోలవచ్చునని రెండూ రెండు రాష్ట్రాలుగా ఉండిపోతే రెండూ కూడా ఆహార స్వయంసమృద్ధిలేక వెనుకపడి ఉండాల్సివస్తుందనీ వివరించారు.

డా॥ ఎం. చెన్నారెడ్డి తన రాష్ట్ర ద్వయ తీర్మానంమీద ప్రసంగిస్తూ ప్రజాస్వామ్యం పటిష్ఠంగా అమలుకావాలంటే చిన్నచిన్న పాలనా ప్రాంతాలుండాలనీ ఒకే భాషా ప్రాంతానికి ఒకేరాష్ట్రా ఉండాలన్న సిద్ధాంతము మీద రాష్ట్రాల పునర్విభజనజరిగితే అదుపులోఉంచజాలనంత పెద్దరాష్ట్రాలేర్పడుతాయనీ ఇందువల్ల సమైక్యతకు భంగంకలుగవచ్చునని ఇంత పెద్ద రాష్ట్రాల్లో ఏ రెండురాష్ట్రాలో కేంద్రంపై తిరుగబడితే ఏమిచేయాలనీ తూర్పుబెంగాల్‌వలె రాష్ట్ర స్వయం ప్రతిపత్తినిఇస్తే కేంద్రం బలహీనపడుతుందనీ తెలియబరిచారు.

నేడు వీరిరువురే మాట్లాడారు. రేపు మరికొందరు ప్రతినిధులు రాగలరని తీర్మానాలపై తమఓటుహక్కువినియోగిస్తారని తలచబడుతున్నది.

ఈ సాయంత్రమే జరుగవలసి ఉన్న కర్నాటక ప్రతినిధుల సమావేశం రేపటికి వాయిదాపడింది. మహారాష్ట్ర ప్రతినిధులు జూన్ 2 వ తేదీ నసే పర్భణీలో సమావేశమై హైదరాబాదురాష్ట్రంవిభజింపబడిఆయాప్రాంతాలు ఆయాభాషారాష్ట్రాల్లో కలుపబడాలని తీర్మానించిఉన్నారు. వీరు సంయుక్త మహారాష్ట్ర పరిషత్తువారు సమర్పించిన మెమోరాండములోని అంశాలనే బలపరుస్తూ తీర్మానించారు. హెచ్. పి. డి. సి. భార్గవ తీర్మానము దృక్పథాల దృష్ట్యా యీ విషయం ప్రత్యేక ప్రాంతీయ ప్రతినిధుల అభిప్రాయాల సేకరణ అవసరమని మహారాష్ట్రప్రతినిధులు భావించారు. అయితే ప్రతినిధులు నేరుగా తీర్మానిస్తే దానికి పి. డి. సి. బద్ధంకాదని కూడా వీరితీర్మానంలోతెలిపారు.

ఉస్మానియా మార్పిడిసమస్యనువాయిదావేయాలి

సెనేట్, అకడమిక్ కౌన్సిల్ సమిష్టి సమావేశ తీర్మానం

హైదరాబాద్, జూన్ 7

ఉస్మానియా విశ్వవిద్యాలయ సెనేటు మరియు అకడమిక్ కౌన్సిలు సమష్టి సమావేశంలో సుమారు రెండుగంటల సేపు చర్చించిన పిదప ప్రస్తుత పరిస్థితిలో ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కేంద్రం తీసుకొని హిందీమీడియంకు మార్చరాదని తీర్మానించబడింది. వైస్-ఛాన్సలర్ డా॥ సూరి భగవంతంగారు అధ్యక్షత వహించారు.

రాష్ట్రంలోని ప్రముఖ విద్యావేత్త శ్రీ ఎల్.జి. గనుచే ప్రతిపాదించబడి 3 ఓట్ల మెజారిటీతో ఆమోదించబడిన ఈ తీర్మానం ప్రస్తుతము పరిశీలనలోనున్న రాష్ట్రాల పునర్నిర్మాణం ఒక దశకు వచ్చేవరకు ఈసమస్యను వాయిదా వేయవలసింది గాప్రభుత్వాన్ని కోరుతున్నది.

సెనేట్ మరియు అకడమిక్ కౌన్సిల్ మొత్తం సభ్యులు 113 మందిలో 82 మంది హాజరైనారు. అందు పబ్లిక్ వర్క్సు మంత్రి డా॥ జి.యస్. మేల్కోటేతో సహా 2 గురు తీర్మానానికి అనుకూలంగా, అసెంబ్లీ స్పీకరు కాశీనాథరావు వైద్యాతో సహా 29 మంది వ్యతిరేకముగాను ఓటుచేశారు.

ఆంధ్రపితామహ శ్రీ మాడపాటి హనుమంతరావుగారు ప్రతిపాదించిన ఒక చిన్న సవరణను తీర్మాన ప్రతిపాదకుడు ఆమోదించి దానిని తీర్మానంలో చేర్చారు.

ఈ తీర్మానం క్రింది విధంగాఉంది: 'విశ్వవిద్యాలయ దశవరకు ఇంగ్లీషు స్థానంలో ప్రాంతీయభాషను బోధనా భాషగా ప్రవేశపెట్టాలని అధికారంలోనున్న పార్టీ అభిప్రాయాన్ని ప్రతిబింబింపజేస్తూ యిటీవల అఖిలభారత కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీసుకొన్న నిర్ణయం దృష్ట్యాను 1954 జూన్‌నుండి బొంబాయి రాష్ట్రంలో విశ్వవిద్యాలయ దశలో హిందీ మీడియంను ప్రవేశపెట్టాలని బొంబాయి ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాన్ని రద్దుచేయడం దృష్ట్యాను హయిద్రాబాద్ రాష్ట్రాన్ని విభజించి ఆయా భాషాప్రాంతాలను ఆంధ్ర మహారాష్ట్ర కర్ణాటకాలలో చేర్చే విషయం నిర్ణయం కానందున ఇది రాష్ట్రప్రజల అవసరాలను తీర్చే ఒకే ఒక విశ్వవిద్యాలయం కావడం వలన ఉస్మానియా విశ్వవిద్యాలయ సెనేట్ మరియు అకడమిక్ కౌన్సిల్ సమిష్టి సమావేశం ఈ సమయంలో విశ్వవిద్యాలయ మార్పిడి సంకల్పాన్ని కేంద్రం తీసుకొని హిందీ మీడియంగా మార్చడానికి ఆమోదించక హయిద్రాబాద్ రాష్ట్రంలోని ఆంధ్రులు మహారాష్ట్రులు కన్నడిగుల విశ్వవిద్యాలయ విద్యలో వచ్చే ఈమార్పువలన నష్టపడకుండా రాష్ట్రాల పునర్నిర్మాణం విషయము తేలేవరకు ఈసమస్యను వాయిదా వేయవలసిందిగా భారతప్రభుత్వాన్ని కోరుతున్నది.

''ఈ సమయంలో నిపుణుల కమిటీకి నివేదించడం చాల అక్రమంఅని కమిటీ అభిప్రాయపడుతున్నది.''

వాయిదావేయాలని యీ సమావేశము నిర్ణయించడం దృష్ట్యా కేంద్రానికి నిర్వహణమార్పిడి చేయడంలో నష్టపరిహారంచెల్లించవలసిందిగా కోరాలని వ్యవసాయ కళాశాలప్రిన్సిపాల్ పాత్రి అమీర్ అలీ సూచన, విశ్వవిద్యాలయాన్ని తీసుకోవాలని కేంద్రాన్ని కోరుతూ హిందీనిగాక ప్రాంతీయ భాషలు [illegible] పరచాలని కోరాలని ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనంగారి సూచన పరిశీలనకు తీసుకోబడలేదు.

మొదట డా॥ సూరి భగవంతంగారు సభ్యులనుఉద్దేశించిమాట్లాడుతూ 1952 ఆగస్టు 6 వ తేదీన అకడమిక్ కౌన్సిల్ ఈసమస్యను చర్చించగోరగా అదిదానికి తగినసమయంకాదని మరోసారి అవకాశం యివ్వబడుతుందని తాను చెప్పానన్నారు. తన వాగ్దానాన్ని చర్చించి ప్రస్తుత సమష్టి సమావేశం యేర్పాటు చేయబడిందని చెప్పారు.

రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి.డి. దేశ్‌పాండే ఒక పాయింట్ ఆఫ్ ఆర్డరుతెస్తూ సమష్టి సమావేశం జరపడానికి అవకాశమిచ్చే నియమం విశ్వవిద్యాలయ సంబంధనలలో లేదన్నారు. సెనేట్, కౌన్సిల్‌లలో ఒకదాని అభిప్రాయం ఒకదానిపై కట్టుబడి ఉండదుగాన యిది సమష్టి సమావేశం కారాదన్నారు.

వైస్-ఛాన్సలర్ ఈ పాయింట్ ఆఫ్ ఆర్డరును త్రోసివేస్తూ సామాన్య ప్రాముఖ్యంగల సమస్యల్ని చర్చించడానికి లోగడ సమష్టి సమావేశాలు జరిగినవన్నారు. ఇక్కడ ప్రకటించబడిన అభిప్రాయం కేవలం కౌన్సిల్‌దిగాని సెనేట్‌దిగాని కాక సమష్టిసమావేశానిది అవుతుంది. వైస్-ఛాన్సలర్ ప్రత్యేకాధికారం ఈ సమావేశాన్ని యేర్పాటుచేసింది.

హయిద్రాబాద్ రాష్ట్ర పీపుల్స్ ఎడ్యుకేషన్ కాన్ఫరెన్సు అధ్యక్షులైన శ్రీ లక్ష్మణరావు గనుతీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఉస్మానియాను హిందీ విశ్వవిద్యాలయంగా మార్చాలని నిర్ణయము తీసుకోవడం యిదివరకే జరిగినందున కౌన్సిల్ మరియు సెనేట్ అభిప్రాయాలను తెలుసుకొని లాభంలేదన్నారు.

భారతప్రభుత్వ నిర్ణయాన్ని విమర్శిస్తూ అది ప్రజాస్వామిక నిర్ణయము కాదని శ్రీ గను అన్నారు. నిర్ణయం తీసుకొనేముందు వారు ప్రజల్ని సక్రమంగా సంప్రతించిఉండవలసింది.

భారతప్రభుత్వం నిపుణుల కమిటీని వేయడానికి ప్రాతిపదికగానున్న హయిద్రాబాద్ శాసనసభలోచర్చించబడిన తీర్మానాన్ని ప్రస్తావించి దానికి బలంలేనందున దానిని పరిగణించరాదని శ్రీ గను అన్నారు. ఉస్మానియా విశ్వ విద్యాలయాన్ని పునర్నిర్మించడానికి భారతప్రభుత్వ నిర్ణయం 1952 లో బయటపడిననాటినుండి చాలా కాలం గడిచిపోయింది. ఆ ప్పుడు వారిముందు రాష్ట్రాల పునర్నిర్మాణ సంకల్పంలేదు. హైద్రాబాద్ రాష్ట్ర భవితవ్యాన్ని ఇంకా నిర్ణయించవలసి వున్నందున రాష్ట్రాల పునర్నిర్మాణ కమిషన్ నివేదిక బయల్పడేవరకు ఈ ప్రశ్నను వాయిదావేయడంఅవసరం విశాలాంధ్రమనేది యేర్పడటం నిజమయితే ఆవిషయం భారతప్రభుత్వం విశాలాంధ్ర రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ప్రశ్నఅవుతుంది.

విశ్వవిద్యాలయ దశలో బోధనా భాషగా ప్రాంతీయ భాషను ప్రవేశపెట్టాలని అఖిలభారత కాంగ్రెసునిర్ణయించింది. హయిద్రాబాదులాంటి బహుభాషారాష్ట్రంలో హిందీనిప్రవేశపెట్టడం ఆ మంచినిర్ణయానికి విరుద్ధం.

హిందీ అభివృద్ధికి ఒక ప్రత్యేకవిశ్వవిద్యాలయం లేక కళాశాల నెలకొల్పడానికి తమకేమీ అభ్యంతరంలేదని ఆయనన్నారు. ప్రస్తుతం రాష్ట్రములోని అన్నిప్రాంతాల ప్రజల అవసరాలను తీరుస్తున్న ఉస్మానియాను హిందీ విశ్వవిద్యాలయం చేయడాన్ని వ్యతిరేకిస్తామన్నారు.

శ్రీ వి.డి. దేశ్‌పాండే తీర్మానాన్ని బలపరుస్తూ ఈనిర్ణయాన్ని ఉస్మానియా విశ్వవిద్యాలయ పూర్వ అధికారులు తీసుకొన్నారని, తరువాత అది అప్పటి హయిద్రాబాద్ ప్రభుత్వముపై విధించబడిందని, అదిప్రజాస్వామ్య ప్రభుత్వంకాదని పేర్కొన్నారు. ప్రస్తుత హయిద్రాబాద్ ప్రభుత్వం ఈవిషయమై మాటఇవ్వడానికి సిద్ధంగాలేదని తనకు తెలియవచ్చిందన్నారు. హయిద్రాబాద్‌లోని మెజారిటీప్రజలు రాష్ట్రాన్ని విభజించాలని కోరుతుండగా ఈదశలో ఈ సమస్యను పరిష్కరించడం సరికాదు. ప్రాంతీయభాష బోధనా భాషగా ఉండాలని ఎ.ఐ.సి.సి. నిర్ణయించింది. ఈ రాష్ట్ర ప్రజలకు హిందీ మీడియం కారాదు.

ఈతీర్మానంపై చర్చను వాయిదా వేయాలని సూచిస్తూ ఈసమస్య చాల

(4 వ పేజీ చూడుడు)

ఇండియాకు యోషిడా రాక వాయిదా

న్యూఢిల్లీ, జూన్ 7

జపాన్ ప్రధాని షిగేరు యోషిడా జెనీవా వెళ్ళుతూఇండియాకురాగలడని యిదివరలో వార్త వెల్వడింది గాని ఇప్పుడాతని ఇండియాకు రాక నిరవధికంగా వాయిదా వేయబడిందని అధికారికంగా తెలుపబడింది.

ఇదివరకు ఏర్పాటు ప్రకారము ఆతడు వచ్చేవారం ఇండియాకు రావాల్సిఉంది.

గృహఆరికపరిస్థితిపై విరక్తి

ఆత్మహత్యకు స్త్రీ ప్రయత్నం

థాణా, జూన్ 7

శరీరంకాలి శ్రీమతి సుమతి సదానంద నక్వా(30)అనే స్త్రీ నిన్న థాణా సివిల్ ఆసుపత్రిలో చేర్చుకోబడింది. పోస్టరువర్కరు సదానంద నారాయణల్లాఅనే వారి భార్యఅయిన సుమతి కుటుంబ ఆర్థికపరిస్థితితో విరక్తిచెంది ఆత్మహత్య చేసుకోడానికిగాను చీరకు నిప్పంటించుకొన్నది. ఇంటిలెలుపల ప్రదేశాన్ని శుభ్రంచేస్తున్న ఆమెభర్త పొరుగువారి కేకలువినినవెంటనేఅక్కడికివచ్చి నిప్పును ఆర్పివేశాడు. అతనికి చేతివ్రేళ్ళపై గాయాలు అయినవి.

'నందికొండ'ను నిర్లక్ష్యపరిస్తే విపరీతస్థితి

ఏర్పడుతుందనినందికొండ ప్రాజక్ట్‌కమిటీ అధక్షుడు శ్రీ కన్నయ్యగారి వివరణ

హయిద్రాబాదు, జూన్ 7

ఏకారణం చేతనైనా నందికొండ ప్రాజెక్టు ప్రథమపంచవర్ష ప్రణాళికలో చేర్చబడకపోతే విపరీత ఫలితాలకు దారి తీయకలదని యీ సాయింత్రం పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ నందికొండ ప్రాజెక్టు కమిటీఅధ్యక్షుడు శ్రీ కోనూరి కన్నయ్య తెలిపారు. ఈ విషయంలో ఆంధ్ర హైద్రాబాద్ ప్రభుత్వ నిర్లక్ష్య విధానానికి ఆయన విచారాన్ని వెల్లడించారు.

మొదటిపంచవర్షప్రణాళికలోనిర్మాణానికిగాను కొయిన, కోసి, రిహాంద్, చాంబర్, మరొక కృష్ణా నదిప్రాజెక్టు మొత్తం 5 మేజర్ ప్రాజెక్టు లంగీకరింపబడ్డాయి. కృష్ణా నదిమీద ప్రాజెక్టు ఏదో తేల్చడానికి భోర్లాకమిటీ 1952 జనవరిలో నియమింపబడింది. అదినందికొండ ప్రాజెక్టును సిఫారసు చేసింది మిగతా ఉత్తరాది ప్రాజక్టుల్ని ప్లానింగ్ కమిషన్ అంగీకరించిందనాదక్షిణాది ప్రాజెక్టు నందికొండ విషయం తేల్చనే లేదు. పరిశీలన పూర్తయిన ఆరు సెలలకుగాని ఆంధ్ర హైద్రాబాద్ ప్రభుత్వాలు సమష్టి ఎస్టిమేట్లు పంపకపోవడమే యీ సమస్యకు కారణం. ఇప్పుడు పంపబడిన రిపోర్టు ప్రకారం రిజర్వాయర్ ఎత్తు 590 అడుగులు. ఈ ప్రాజెక్టువల్ల లంగ్రాలో 2388000 ఎకరాలు హైద్రాబాద్‌లో 795000 ఎకరాలు సాగవుతాయి. దీనికయ్యే 122 కోట్ల ఖర్చులో ఆంధ్రప్రభుత్వం 73 వంతులు భరిస్తుంది.

ఈ వివరాలను తెలుపుతూ శ్రీ కన్నయ్య కృష్ణానదీలోయ ప్రజలు అటు ఆంధ్రరాష్ట్రం వారైనా ఇటుహైద్రాబాద్ వారైనానందికొండప్రాజెక్టు పట్ల ప్రాముఖ్యం తెలుసుకున్నారనీ ఉభయప్రభుత్వాల విలంబనకు వారు అసంతృప్తి వహిస్తున్నారనీ అన్నారు. నందికొండ ప్రాజక్టును మొదటి పంచవర్షప్రణాళికలో చేర్చాలో లేదా రెండో ప్రణాళికలో చేర్చాలో తేల్చబడగలదని మన ముఖ్యమంత్రి అనడం విచిత్రమనీ ఆయన ప్రథమ ప్రణాళికలోచేర్చాలని పట్టుపట్టాల్సింది పోయి ఇలా రెండోప్రణాళికలో చేర్చవచ్చునన్నట్లు మాట్లాడడంవల్ల ఆయన తన అసంతృప్తి వెల్లడించారు.

ఆయన ఆంధ్ర ఇరిగేషన్ మంత్రి విధానాన్ని విమర్శిస్తూ అంధ్ర ప్రభుత్వం నందికొండను విచిడిపుచ్చి తుంగభద్ర హైలెవెల్ కెనాల్‌ను పంచవర్ష ప్రణాళికలో చేర్చాలని ప్రయత్నిస్తున్నదని అన్నారు. కాని నందికొండ ప్రాజెక్టు మొదటి ప్రణాళికలో చేర్చుకున్నట్లయితే ఏ పరిశీలిత పరిస్థితులేర్పడగలవని శ్రీ కోనూరి కన్నయ్య హెచ్చరించారు.

మంత్రిపదవికై శంకరదేవ్ ప్రయత్నాలు

రిజర్వుడు స్థానాల ఎం.ఎల్.ఏల సంఘ నిర్మాణంపట్ల వ్యతిరేకత

హైద్రాబాద్, జూన్ 7

ఉపమంత్రి శ్రీ శంకరదేవ్ నిర్వహించే హయిద్రాబాద్ రిజర్వుడు స్థానాల ఎం. ఎల్. ఏ.ల సంఘంపై చాల అభిప్రాయభేదాలు న్నాయి. మంత్రిపదవికి ప్రొమోషన్ పొందడానికిగాను శ్రీ శంకరదేవ్ తన స్థానాన్ని సంఘబలితం చేసుకొనే ఉద్దేశంతో ఈ సంఘాన్ని స్థాపించారని తెలుస్తున్నది.

కాంగ్రెసు వ్యవస్థ ఏకీకరణకు ఈ సంఘంఉనికి ప్రమాదకరమని కాంగ్రెస్ పార్టీ సభ్యులు కొందరు భావిస్తున్నారు. మంత్రిపదవినుండి తొలగించినప్పుడు శ్రీ శంకరదేవ్ మంత్రివర్గానికి వ్యతిరేకంగా హరిజనులలో ప్రచారం చేయడం తరువాత ఉపమంత్రి పదవికి సమ్మతించడం వారు పేర్కొంటున్నారు. హరిజనుల్ని 'భారత దేశంలోని నీగ్రోల'ని ఇటీవల పేర్కొన్న డ్రాన్ఫ్ జట్టి ప్రస్తుతం అమెరికా కెనడాలలో పర్యటనకు వెడుతున్న శ్రీ శంకరదేవ్ విదేశాలలో ఏమి చెబుతారో అని వీరు భయపడుతున్నారు. హరిజనులకు ప్రభుత్వం తగినంత సహాయం చేయడంలేదని ప్రకటించి తరువాత రిజర్వుడు స్థానాల ఎం-ఎల్-ఏల సంఘ అధ్యక్షుడి హోదాలోనేగాని ఉపమంత్రిగా ఆ మాట చెప్పలేదని బ్రాహ్మణ బాలికల్ని హరిజన బాలురకు కేటాయించాలనిచెప్పి తరువాత హాస్య ధోరణిలో అన్నాననిచెప్పి యీ విధంగా ఎన్నో తప్పుటడుగువేసే శ్రీ శంకరదేవ్‌ను ఒక కంటకనిపెట్టి ఉంచడం అవసరమని కొన్ని వర్గాలలో భావించబడుతున్నవి. (స్వ-వి)

స్పీకర్ వైద్యా శ్రీనగర్ ప్రయాణం

హైద్రాబాద్, జూన్ 7

హైద్రాబాద్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ కె.ఎస్.వైద్యా 10వ తేదీన బయలుదేరి శ్రీనగర్ వెళ్తున్నారు. అక్కడ జరిగే స్పీకర్ల సమావేశానికాయన హాజరై నాల్గు వారాలపాటు విశ్రాంతి తీసుకొని తిరిగి జులై మొదటి వారంలో ఆయన నగరానికి వస్తారు.

ఇండియాలో లక్క పరిశ్రమ

కరపత్రం ప్రచురణ

న్యూఢిల్లీ, జూన్ 7

ఇండియా విదేశ వాణిజ్యంలో లక్క ప్రధానమైనవస్తువు ఇండియాలో లక్క ఉత్పత్తి ఎసుమతి తిసుమతి ధరలు లక్క పరిశ్రమలోని కార్మికుల వేతనాలుమొదలైనవిషయాలతో ఇండియా ప్రభుత్వ ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖకు చెందిన ఎకనామిక్సు అండ్ స్టాటిస్టిక్స్ డైరెక్టర్ కార్యాలయంవారు 'ఇండియాలో లక్క పరిశ్రమ 1951-52' అనే క్రొత్త కరపత్రాన్ని ప్రచురించారు. లక్క పరిశ్రమలో వారికి వ్యాపారస్థులకు అదిచాల ఉపయోగపడుతుంది. ఇట్టి కరపత్రాలు సంవత్సరానికి ఒకటి చొప్పున సరుగా ఇక ముందు ప్రచురించబడగలవు.

లండన్‌నుండి రోమ్‌కు 1 గంట 41 నిమిషాలు

రోమ్, జూన్ 7

ఒక కాన్బరా జెట్ బాంబర్ విమానం నిన్న ఒక గంట 41 నిమిషాల కాలంలో లండన్ నుండి రోమ్ నగరంచేరుకొంది. అనగా గంటకు 564 మైళ్ళ వేగాన్ని కలిగిఉంది. లండన్ రోముల మధ్యదూరం 950 మైళ్ళు.

ఈబాంబర్ విమానం లింగన్ ఫైర్ లో ఉదయం 7-41 గంటలకు బయలుదేరి లండన్ ద్వారా 1030 మైళ్ళు ప్రయాణంచేసిఒక గంట 41 నిమిషాలలో రోంచేరుకొంది. ఈవేగంతో ఇంతకుముందు చేరుకొనలేదు.

అనిర్ణీతంగా చర్చలు నేటికి వాయిదా

హయిద్రాబాద్, జూన్ 7

హైద్రాబాదు రాష్ట్ర విభజనానంతరం మిగిలే తెలుగు ప్రాంతాల భవిష్యత్తునుగురించి నిర్ణయంతీసుకొనేందుకు యీ సాయంత్రం పి. సి. సి. తెలంగాణ ప్రతినిధుల సమావేశమై రాత్రి చాలాసేపటివరకు చర్చలుజరిపి అనిర్ణీతంగా రేపు ఉదయానికి చర్చలు వాయిదావేశారు. ఈ సమావేశంలో విశాలాంధ్రనిర్మాణాన్నికోరుతూ శ్రీ వి. బి. రాజు, రెండు తెలుగురాష్ట్రాల ఏర్పాటునుకోరుతూ శ్రీ ఎం. చెన్నారెడ్డిగార్లు తీర్మానాలు ప్రతిపాదించారు.

ఈ రెండు తీర్మానాలమీద ప్రతిపాదకులు తమ తమ దృక్పథాల్ని వివరిస్తూ ఉపన్యసించారు. రేపుదయం 8 గంటలకు గాంధీభవన్‌లో తిరిగి తెలంగాణ ప్రతినిధులు సమావేశమై నిర్ణయం తీసుకుంటారు. రాష్ట్రవిభజన విషయంలో అందరికీఏకాభిప్రాయమే ఉందనీ ఇక విశాలాంధ్రమా, రెండు తెలుగురాష్ట్రాలా అనువిషయమే తేల్చాలనీ ఒక ప్రతినిధిఅన్నారు.

కాంగ్రెస్ నియమావళి ప్రకారము ప్రాంతీయసమావేశాలుపెట్టే అనుమతి లేనందున యీ సమావేశం నియమబద్ధమైనదేనాఅని శ్రీ పి. పుల్లారెడ్డి ఒక పాయింటాఫ్ ఆర్డర్‌ను లేపగా పి. సి. సి. కార్యవర్గానికి అలా సమావేశాలుజరిపేహక్కు అధికారముందని అధ్యక్షుడు దాన్ని త్రోసివేశారు.

నేటి సమావేశానికి 107 గురుప్రతినిధులకు 50 మంది హాజరయ్యారు. ఎం. పి. లు శాసనసభా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గసభ్యులుకూడా హాజరయ్యారు. పి. సి. సి. కార్యదర్శి శ్రీ పుల్లప్పలోయార్ సమావేశానికి అధ్యక్షతవహించారు.

శ్రీ వి. బి. రాజు తన విశాలాంధ్ర తీర్మానంపై ప్రసంగిస్తూ అన్ని తెలుగు ప్రాంతాలను ఒక పరిపాలనాధికారం క్రిందకు తేవడంవల్ల ఆర్థికాభివృద్ధి సాధింపబడగలదనీ తెలంగాణలోని ఖనిజసంపత్తిని ఆంధ్ర రాష్ట్రంలోని డెల్టా భూసారాన్ని వినియోగించుకొని నిరుద్యోగాన్ని దారిద్ర్యాన్ని పారద్రోలవచ్చునని రెండూ రెండు రాష్ట్రాలుగా ఉండిపోతే రెండూ కూడా ఆహార స్వయంసమృద్ధిలేక వెనుకపడి ఉండాల్సివస్తుందనీ వివరించారు.

డా॥ ఎం. చెన్నారెడ్డి తన రాష్ట్ర ద్వయ తీర్మానంమీద ప్రసంగిస్తూ ప్రజాస్వామ్యం పటిష్ఠంగా అమలుకావాలంటే చిన్నచిన్న పాలనా ప్రాంతాలుండాలనీ ఒకే భాషా ప్రాంతానికి ఒకేరాష్ట్రా ఉండాలన్న సిద్ధాంతము మీద రాష్ట్రాల పునర్విభజనజరిగితే అదుపులోఉంచజాలనంత పెద్దరాష్ట్రాలేర్పడుతాయనీ ఇందువల్ల సమైక్యతకు భంగంకలుగవచ్చునని ఇంత పెద్ద రాష్ట్రాల్లో ఏ రెండురాష్ట్రాలో కేంద్రంపై తిరుగబడితే ఏమిచేయాలనీ తూర్పుబెంగాల్‌వలె రాష్ట్ర స్వయం ప్రతిపత్తినిఇస్తే కేంద్రం బలహీనపడుతుందనీ తెలియబరిచారు.

నేడు వీరిరువురే మాట్లాడారు. రేపు మరికొందరు ప్రతినిధులు రాగలరని తీర్మానాలపై తమఓటుహక్కువినియోగిస్తారని తలచబడుతున్నది.

ఈ సాయంత్రమే జరుగవలసి ఉన్న కర్నాటక ప్రతినిధుల సమావేశం రేపటికి వాయిదాపడింది. మహారాష్ట్ర ప్రతినిధులు జూన్ 2 వ తేదీ నసే పర్భణీలో సమావేశమై హైదరాబాదురాష్ట్రంవిభజింపబడిఆయాప్రాంతాలు ఆయాభాషారాష్ట్రాల్లో కలుపబడాలని తీర్మానించిఉన్నారు. వీరు సంయుక్త మహారాష్ట్ర పరిషత్తువారు సమర్పించిన మెమోరాండములోని అంశాలనే బలపరుస్తూ తీర్మానించారు. హెచ్. పి. డి. సి. భార్గవ తీర్మానము దృక్పథాల దృష్ట్యా యీ విషయం ప్రత్యేక ప్రాంతీయ ప్రతినిధుల అభిప్రాయాల సేకరణ అవసరమని మహారాష్ట్రప్రతినిధులు భావించారు. అయితే ప్రతినిధులు నేరుగా తీర్మానిస్తే దానికి పి. డి. సి. బద్ధంకాదని కూడా వీరితీర్మానంలోతెలిపారు.

నేరుగా కరాచీ-ఢాకాల మధ్య విమానయానం

పాక్ ప్రధాని మహ్మదలీ చే ప్రారంభోత్సవం

కరాచీ, జూన్ 7

యెక్కడా ఆగనక్కరలేకుండా కరాచీ-ఢాకాలమధ్య నేరుగా ప్రయాణము చేయడానికి వీలయిన మొదటి పాకిస్థాన్ అంతర్జాతీయ విమాన సర్వీసును నేడు పాక్‌ప్రధాని మహ్మదలీ ప్రారంభించాడు. పాకిస్థాన్ ఛాగోళిక ప్రత్యేకతవలన యీనాన్ స్టాప్ కరాచీ-ఢాకా విమానసర్వీసు ప్రారంభించడం చరిత్రాత్మక విషయమని ఆయన అన్నాడు. ఈ విమాన సర్వీసులో ప్యాసింజరు రేటు ఒక్కంటికి రు. 50 లు కాస్త న అంటే పడాడికి పదిలక్షలు ప్రభుత్వంసబ్సిడీ యిసుంది. యీ విమాన సర్వీసులో ఉపయోగించే ఎవియేషన్ స్పిరిట్‌పై పన్ను ఉండదు.

ఈసెలాఖరులోగా కరాచీ-ఢాకా విమానసర్వీసు లాహోర్ మీదుగా మరొకటి ప్రారంభమౌతుందని మహ్మదలీ నేడన్నాడు. జాయింట్ సర్వీసును పాక్-అంతర్జాతీయ సర్వీసులో కలిపివేసేవిషయం కూడా ఆయన పరిస్తావించాడు. (యు. పి. ఐ)

ఫ్రెంచిండియా సమస్యా పరిష్కారావకాశం

ఇంకాఉన్నట్లే అభిజ్ఞవర్గాల వివరణ

న్యూఢిల్లీ, జూన్ 7

ఫ్రెంచిండియా భూభాగాలను గురించి ప్యారిస్‌లోజరిగిన సంప్రదింపులు విఫలమైనప్పటికీ యీ సమస్య సక్రమంగానే పరిష్కారముకావడానికి ఇంకాఅవకాశంఉన్నట్లు అభిజ్ఞవర్గాలద్వారా తెలుసున్నది. అంతేకన్నా ఇప్పటికేసీ చెప్పజాలమని కూడా ఆవర్గాలన్నాయి.

ఈ సందర్భంలో నిన్న ప్రధాని శ్రీయుత ఫ్రెంచిరాయబారి కౌంట్ ఆల్ఫ్రెరాగ్‌లమధ్యసమావేశంజరగడమూ తిరిగి ఆతడు విదేశాం

మాజీ సైనికుల పునరావాస సౌకర్యాలు

కొత్తఢిల్లీ, జూన్ 7

మాజీ సైనికులకు పునరావాస సౌకర్యాలు కలిగించడానికి ఇండియా ప్రభుత్వం అమలు జరుపుతున్న వివిధ ప్రణాళికలు విజయవంతంగా సాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఇండియా ప్రభుత్వ రక్షణ మంత్రిత్వశాఖకు చెందిన పునరావాస కల్పనశాఖ నాలుగు ప్రణాళికలను రూపొందించారు. అది మాజీ సైనికులకు సాగుచేసుకోడానికి భూమిఇవ్వడం, వృత్తిశిక్షణలేక సాంకేతిక శిక్షణ రవాణా సహకార సంఘాల స్థాపన, ప్రయివేటు సర్వీసులలోగాని ప్రభుత్వ శాఖలలోగాని ఉద్యోగాల కల్పన.

1951 జనవరిలో పునరావాస శాఖను నెలకొల్పినప్పటినుంచీ ఇండియా రక్షణ మంత్రిత్వశాఖ ఈ ప్రణాళికల నిర్వహణలో భూమి మంజూరు ప్రణాళికకు ప్రత్యేకంగా 22,23,000 రూపాయిలు రాష్ట్రప్రభుత్వాలకు మంజూరు చేసింది. వివిధ రాష్ట్రాలలోను 3,700 ఎకరాలు సాగులోకితీసుకు రాబడ్డాయి. మొత్తం 3,200 మందిలోను 1500 మంది మాజీ సైనికులకు సాగుచేసుకోడానికి భూమిఇవ్వబడింది. కార్మిక మంత్రిత్వశాఖ రాష్ట్రప్రభుత్వాలుపర్యవేక్షిస్తున్న శిక్షణ కేంద్రాలలోమాజీసైనికులకు వృత్తివిద్యాశిక్షణ సాంకేతిక శిక్షణ గరపడానికి ఏర్పాట్లు చేయబడ్డాయి. శిక్షణ కాలంలో నెలకు 25 రూపాయలు స్టయిపెండ్ హాస్టలులో ఉచిత సౌకర్యాలు ఏర్పాటు చేయబడతాయి. 1951 జనవరినుంచి1953 మార్చి వరకూ 240 మంది మాజీ సైనికులకు శిక్షణ ఇవ్వబడింది. మరో 214 మంది ఇప్పుడు శిక్షణ పొందుతున్నారు. వివిధ రాష్ట్రాలలో మాజీ సైనికులకు పోలీసుశాఖలో ఉద్యోగాలు కలిగించబడ్డాయి. మాజీ సైనికులకు ఉద్యోగాలకోసం పారిశ్రామిక సంస్థలను వాణిజ్య సంస్థలను కోరడం జరిగింది. కమ్యూనిటీ ప్రాజక్టుల కార్యక్రమంలో అనేక మంది మాజీ సైనికులకు ఉద్యోగాలు చూపబడ్డాయి.

రోడ్డు నిర్మాణం

నేషనల్ కేడెట్ దళంచే

కొత్తఢిల్లీ, జూన్ 7

ఢిల్లీ రాష్ట్రంలో కమ్యూనిటీ ప్రాజెక్టుల కార్యక్రమం అమలుజరుపబడుతున్న ప్రాంతంలో నేషనల్ కేడెట్ దళానికి చెందిన 200 మంది కేడెట్లు షేరాకుర్దు గ్రామంనుంచి ముకుందా వరకు 8 మైళ్ళ పొడవుగల రోడ్డును నిర్మించారు. ఇండియా ప్రభుత్వరక్షణ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ నతీష చంద్ర ఆ ప్రాంతాన్ని దర్శించారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమం పట్ల ఉత్సాహాన్ని ప్రదర్శించడం లేదని దాదాపుగ సహాయ నిరాకరణాన్ని సాగిస్తున్నారని డిప్యూటీ మంత్రి అక్కడ ఒక సభలో చెప్పారు.

ఆస్ట్రియాలో వాణిజ్యం

కొత్తఢిల్లీ, జూన్ 7

ఇండియా, ఆస్ట్రియాలు 1952లో కుదుర్చుకొన్న రెండేళ్ళ వాణిజ్య ఒడంబడిక 1954 జూన్‌తోముగుస్తుంది. మరం కొత్త ఒడంబడిక చేసుకొనడానికి సంప్రతింపులు జరుపవలసి వున్నందున 1954 డిసెంబరు 31 వరకూ పాత ఒడంబడిక పొడిగించబడింది. 1953-54 ఆర్థిక సంవత్సరంలో ఇండియా 2,30,35,561 రూపాయల విలువగల వస్తువులను ఆస్ట్రేలియానుంచి దిగుమతి చేసుకొన్నది.

నిర్వాసులకు గృహవసతి

కొత్తఢిల్లీ, జూన్ 7

చవుకఇళ్ళ నిర్మాణ ప్రణాళికక్రింద నిర్మించబడిన ప్రభుత్వ గృహాలను నిర్వాసులకు ఇవ్వడానికిగాను భారత ప్రభుత్వ పునరావాసశాఖవారు త్వరలోనే కొన్ని నిర్ణయాలు చేయగలరు. దుకాణాల విషయంలో ప్రభుత్వం వేలంపద్ధతి అనుసరించగలదని తెలుస్తున్నది.

రైల్వే సౌకర్యాలు

కొత్తఢిల్లీ, జూన్ 7

పశ్చిమ ఇండియా, రాజస్థాన్‌లలోని ప్రజలకు రైల్వే ప్రయాణములో యెక్కువ సౌకర్యాలు కలిగించడానికి నిర్ణయించబడింది. అహమ్మదాబాద్ వద్ద సబర్మతీ స్టేషనును అభివృద్ధిచేయడానికి నిర్ణయించబడింది. కచ్ ముఖ్య పట్నము నుంచి ఆదిపూరు కుగల రోజులైనును మీటర్ గేజులైనుగా మార్చడానికి నిర్ణయించబడింది.

గోలకొండపత్రిక

జయ సం॥ జ్యేష్ఠ శు॥ 8 మంగళవారం

తూర్పు పాకిస్తాన్‌లో అసంతృప్తి

తూర్పు పాకిస్థాన్‌లో గవర్నర్ పరిపాలన ఏర్పరచబడి కమ్యూనిస్టుల ఔళనాకాండ పేరుతో చేయబడుతున్న అరెస్టులు, అవలంబించబడుతున్న దమననీతి శ్రుతిమించి రాగాన పడుతున్నవి. ఈ ప్రాంతంలో పోయిన ముస్లింలీగ్ ప్రాబల్యాన్ని కూడదీసుకొనడానికి ప్రతిపక్షమగు యునైటెడ్ ఫ్రంటును అణచడానికి తీసుకొనబడిన ఈ చర్య విషమ ఫలితాల ఇచ్చి, పాకిస్థాన్ కేంద్రప్రభుత్వానికి బహుళ సమస్యల సృష్టించి దాని అస్తిత్వానికే ప్రమాదాన్ని కల్పింపగలదనుట నిర్వివాదాంశము.

తూర్పు బెంగాల్‌కు గవర్నరుగా నియమింపబడిన మేజర్ జనరల్ మిర్జా అమెరికా-పాక్ ఒప్పందానికి కారణభూతుడు. ఇట్టి ఒప్పందం చేసుకోవాలనే ఆలోచన మొదట ఇతనికే కలిగినది. ఏ కారణమువల్లనైతేనేం అమెరికా ప్రాబల్యం పాకిస్థాన్‌లో రోజురోజుకూ అధికమవుతున్నది. ఫజులుల్ హక్ ప్రభుత్వం బర్తరఫ్‌కు యు. ఎన్. ప్రోత్సాహ ప్రోద్బలములుకూడా ఉన్నవని అనుమానింపబడటం అసహజము కానేరదు. ఇక్కడ గవర్నర్ పరిపాలన ఏర్పరచబడటము కారణంగా అల్పసంఖ్యాకుల పరిస్థితి అధ్వాన్నమైనది. వీరిలో భయాందోళనలు అధికమవుతున్నవి. ఇప్పటికే మహిళలలో అరెస్టుల సంఖ్య వేయికి అందుచున్నదని అధికారిక అంచనా. ఢాక్కాలోని మార్వాడీ జనపనార వర్తకులు పశ్చిమ బెంగాలుకు వెళ్ళివస్తున్నారు. పన్నెండు మందికిపైగా ఎమ్. ఎల్. ఏ. లు అరెస్టు చేయబడినారు.

తూర్పు బెంగాల్ యొక్క శాసనసభ రద్దు చేయబడకపోయినా అది త్వరలో సమావేశమయ్యే అవకాశము కల్పించబడగలదని ఆశించుటకు వీలులేదు. యునైటెడ్ ఫ్రంటు నాయకులకు నిర్బంధములోఉన్న ఫజులుల్ హక్‌ను కలిసేందుకు అనుమతింపబడలేదు. కమ్యూనిస్టులు అజ్ఞాతవాసములోకి పోతున్నారు. సైనిక గవర్నరు ఆగు మిర్జా పరిశ్రమలలోనుండి కమ్యూనిస్టులను-కమ్యూనిస్టు సానుభూతిపరులను ప్రభుత్వం ఔళన చేయగదని చేసిన ప్రకటన పెక్కు అనుమానాలను రేకెత్తించేదిగా ఉన్నది.

పాకిస్థాన్ ప్రభుత్వం తూర్పు బెంగాలులో గవర్నరు పరిపాలనను ఏర్పరచడం ఏవిధంగాచూచినా వివేకవంతమైన చర్య కాజాలదు. ప్రజాస్వామికమైన ఆక్కడిప్రభుత్వాన్ని రద్దుచేసి, ప్రజా హక్కులకు భంగాన్ని కలిగించడం కేవలం నిరంకుశత్వాన్ని చాటుతున్నది. అసలుకు ముస్లింలీగ్ ఫ్రంటు ప్రభుత్వాన్ని పడగొట్టాలని మొదటినుండీ కోరుతున్నది. ఢాక్కాలోని పరిశ్రమలందు కార్మికులలో బయలుదేరిన కొట్లాటలు-జరిగిన కాల్పుల ఊతగాకొని కేంద్రప్రభుత్వం యీ చర్య తీసుకొన్నా, హక్ మంత్రివర్గాన్ని రద్దుచేయవలసిన ఆవశ్యకత, అందుకుగల సిసలైన కారణాలు తెలుపబడలేదు. పాకిస్థాన్ గవర్నరుజనరల్ తూర్పు బెంగాలులో గవర్నర్ పరిపాలన యేర్పరచడానికి ఫ్రంటు మంత్రివర్గంపై ఏలాటి ఆరోపణ చేయలేదు.

పాకిస్థాన్ ప్రధాని, ఫజులుల్ హక్ ఉద్దేశాలను అనుమానించి అతన్ని దేశద్రోహిగా చిత్రించినా, ఈతని అభిప్రాయంలో తూర్పు పాకిస్థాన్ ప్రజలు ఏకీభవించగలుగడము అనుమానాస్పదం. ముస్లింలీగ్‌వారు ఎన్నికల సమయములో ఫ్రంటుపై ఇంతకన్నా అధికంగానే ఆరోపణలు చేశారు. వీటిని తూర్పు బెంగాల్ ప్రజానీకం త్రోసివేసినది. ప్రజలు తమకు ఇష్టమైనవారిని శాసనసభకు ఎన్నుకొన్నారు. ఈ ప్రజాప్రతినిధుల పరిపాలనను తూర్పు బెంగాలుకు లభించకుండా ముస్లింలీగ్ చేస్తున్నది. అందువల్ల ముస్లింలీగ్‌పై ప్రజా విద్వేషం పెరగడం తథ్యం.

తూర్పు పాకిస్థాన్‌లో ప్రశాంతత నెలకొన్నదని, గవర్నర్ పరిపాలనవల్ల ఎట్టి అవాంతరాలు యేర్పడలేదని పాక్ ప్రభుత్వం ఒకవైపు ప్రచారం చేస్తున్నది. కాని తూర్పు బెంగాల్ గవర్నర్ కర్ఫ్యూలాలను సృష్టిస్తే పరిశ్రమలన్నిటిని మూసివేస్తానని, అవసరమైతే మార్షల్ లాను ప్రయోగించగలనని ప్రకటనలు చేస్తున్నాడు. ప్రత్యేకంగా పోలీస్ మరియు సైనిక సిబ్బందిని తెప్పించి దమననీతితో సాధించే శాంతి వాస్తవికమైన శాంతి కాగలదా? రాష్ట్ర పరిపాలనను పునర్నిర్మాణం చేయడానికిగూడా సైనిక గవర్నర్ కంకణము కట్టుకొన్నాడు.

తూర్పు బెంగాల్‌లో పోలీస్ బలంద్వారా సాధింపజూస్తున్న శాంతి, ముస్లింలీగ్ ప్రాబల్యం అందని మ్రాని పండే కాగలదు. ప్రజలలో అసంతృప్తి అధికమవుతుండటము చూస్తే, పాక్ ప్రభుత్వ చర్య తూర్పు బెంగాల్ సమస్యను పరిష్కరించుటకు మారుగా కోతి పుండులా తయారవగలదని చెప్పవచ్చును.

ఇండియాకు అమెరికా సాయం

ఆవశ్యకతనై హార్టుఫోర్డు కోరన్టు పత్రిక

హార్టుఫోర్డు, జూన్ 7

"ప్రజాస్వామ్య క్షేమానికి ఇండియా" అనే శీర్షికను హార్టుఫోర్డు కోరన్టుపత్రిక జూన్ 1వ తేదీన సంపాదకీయంలో ఇలావ్రాసింది:

ప్రపంచవిషయములో ఇండియా స్థానాన్ని గురించి ఇండియాలో అమెరికా రాయబారి జార్జి అల్లెన్ తెలియజేసిన విషయాలు, ఆయనకు పూర్వం ఆపదవిని నిర్వహించిన చెస్టర్ బౌల్స్ తెలియజేసినవిషయాలలాగానేవున్నాయి. కమ్యూనిస్టుచైనా, ప్రజాస్వామ్య ఇండియాలమధ్య ఈ నాడుజరుగుతున్న పోటీయొక్క పర్యవసానంపైన ఆసియా భవిష్యత్తు ఆధారపడివుందని అల్లెన్ ఇటీవల వాషింగ్టన్‌లో అన్నారు. ఇండియాలో 33 కోట్లమంది ప్రజలు "తాము స్వయంగా ఎన్నుకున్న ప్రభుత్వ నాయకత్వాన" దారిద్ర్యాన్ని, అజ్ఞానాన్ని, పారదోలి నవనాగరికతను అలవర్చుకొనడానికి ప్రయత్నిస్తున్నారు. అయితే ఈపనిని వారు "వ్యక్తిగతమయిన రాజకీయ మత, సాంఘిక హక్కులను" గౌరవిస్తూ నిర్వహిస్తున్నారు.

కొత్తగా స్వాతంత్ర్యాన్ని సంపాదించిన ఆసియాలోనిదేశాలకు, ఇంకా తిరుగుబాటును జరుపుతున్న దేశాలకు ఇండియాఆదర్శం కావచ్చు. అందువల్ల ఇండియాలో జరుగుతున్న కృషి విజయవంతంకావడం మనకంతో ముఖ్యం-ఇండియాప్రధాని నెహ్రూకు, మనకు గల అభిప్రాయభేదాలను మనం అట్టే లక్ష్యపెట్టకూడదు. నిజానికి ఇటువంటి ఉద్దేశంతోనేవిదేశాలలో అమెరికా వ్యవహార నిర్వహణశాఖవారు, ప్రపంచ బ్యాంకువారు, ఇండియా, బ్రిటిష్ అమెరికాలలోని ప్రయివేటు పెట్టుబడిదారులుకలిసి ఇండియాలో ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషను ఒకదానిని కొత్తపద్ధతులపైన ఏర్పాటు చేయడానికి పూనుకున్నారు.

అభ్యుదయలోపంగలదేశాలలోస్థానికంగాఉన్న పెట్టుబడిదారులచేత తమ ధనాన్ని కొత్తపరిశ్రమల స్థాపనకై వినియోగించేటట్లు చేయడం ఒక పెద్దపనుల్య. కాని కొత్తగా ఏర్పాటుచేయబడుతున్న ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్‌వారు 3,50,00,000 డాలర్లపెట్టుబడిని సమకూర్చుతారు. ఈ ధనాన్ని 10,00,00,000 డాలర్లవరకు పెంపొందించవచ్చునని ఈ సంస్థవారు భావిస్తున్నారు.

ఇండియాలో కొత్తకొత్త పరిశ్రమలను ఏర్పాటుచేయడానికి ఈ ధనంవినియోగించబడుతుంది. ప్రస్తుతం ఇండియాలో అమలుజరుగుతున్న పంచవర్ష ప్రణాళికక్రింద వ్యవసాయాభివృద్ధిమాత్రం అనుకున్నదానికంటె బాగా జరుగుతున్నది. కాని పరిశ్రమలు మాత్రం వెనకపడుతున్నాయి. ఇండియా విస్తీర్ణాన్నిబట్టి, అక్కడసాధించవలసిన పారిశ్రామికాభివృద్ధిని బట్టి చూస్తే 10,00,00,000 డాలర్లు పెద్ద మొత్తమేమీకాదు. కాని ఇండియా తానుకోరుతున్నవిధంగా పారిశ్రామికదేశంగా తయారు కాగలగడానికి ఇదిదారితీయగలదు, ఇప్పుడుజరుగుతున్నప్రచ్ఛన్నయుద్ధం మనకు వ్యతిరేకంగా పరిణమించకుండా వుండాలంటే, ఇండియా తానుకోరుతున్న విధంగా పారిశ్రామిక దేశంకావడమే మన కుముఖ్యం.

భూ విరాళాల సేకరణ

హయిద్రాబాద్, జూన్ 7

భూదాన యజ్ఞనమితి సభ్యులు శ్రీ చుండి జగన్నాథంగారు తమ పర్యటన కార్యక్రమంలో భూ విరాళాల సేకరణ వివరాలు:-

శ్రీయుతులు సురాభి శ్రీనివాసన్ 15 ఎకరాలు, గూడి వెంకటరెడ్డి 9 గుంటలు (తరి), ఎ. వేణు గోపాల్ రావు 10 ఎకరాలు, వి. రామచంద్రం పి. రంగారావులు 5 ఎకరాలు, వెంకట కృష్ణారావు 1 ఎ. 29 గుంటలు, ఎ. గోవిందరావు 5 ఎకరాలు, వెంకట మురళీధర్ 2 ఎకరాలు, కొండం రాజారెడ్డి 2 ఎకరాలు, కె. వెంకట రెడ్డి, కె. చిన్న నరసింహారెడ్డి 2 ఎకరాల 20 గుంటలు, కలకొండ లక్ష్మారావు 1 ఎ. 30 గుంటలు, మురళీధర్ రావు 10 ఎ. 0గుంటలు, జి. రాజేశ్వర్‌రావు 4 ఎకరాలు, జి. రామగోపాల్‌రావు 4 ఎకరాలు, వి. వెంకట రావు 2 ఎకరాలు, ఎం. వెంకట రావు 1 ఎకరం, శ్రీమతి జె. రాధమ్మ 10 ఎకరాలు. మొత్తంభూమివసూలు — ఎ. 70-23 గుం.

(ఎ.ఎన్.ఎస్)

కుట్టు పని వారల సమస్యలు

ప్రభుత్వం నుండి తోడ్పాటుకు

శ్రీ టి. నరసింహులుగారి అభ్యర్థన

హయిద్రాబాద్, జూన్ 7

"కుట్టు పనివారిస్థితి దినదినము దిగజారిపోతున్నది. స్వాతంత్ర్యంతర్వాత వీరికి సరిగా పనిలభించుటలేదు. ప్రభుత్వము శ్రద్ధ తీసుకొన్నచో అందరికి ఒంటిసిండా బట్టలు వీరికి చేతిసిండా పని లభింపగలదని" అఖిల హయిద్రాబాద్ ప్రథమ మేరు మహాసభకు అధ్యక్షతవహిస్తూ టి. నర్సింహులు గారన్నారు.

వీరు మేరుకులము ఏవిధముగా ఏర్పడినది నేడు వారిని ఎదుర్కొంటున్న సమస్యల ప్రస్తావిస్తూ ఈవిధముగా ప్రసంగించిరి.

"భారతదేశములోని నివసించిన ఆదిమజాతివారు, ఆర్యులలో ఏకమైన తర్వాత వివిధ వృత్తులను కర్మలను బట్టి వర్ణాశ్రమ ధర్మాలుఏర్పడినాయి. భగవద్గీతలో నిర్వచించిన ప్రకారం చతుర్వర్ణాలు గుణకర్మల ననుసరించి ఏర్పడి రానురాను అవి చిన్న చిన్న కులాలుగా రూపొంది స్వార్థాలకు పరస్పర విద్వేషాలకు దారితీశాయి."

"వృత్తులుచేసుకు సేవారు వారివారి వృత్తులనుబట్టి కులాలవారైనారు. ఒక కులానికి మరొక కులముతో సంబంధాలు లేకుండా నిరోధింపబడింది. ఇలా పేదవర్గము అంతా చిన్నచిన్న కులాలక్రింద విభజింపబడి ఐకమత్యం లేకుండా చెడిపోయింది"

"ఇంగ్లీషువారి కాలంలో ఈవిభేదాలు ఇంకా బలపడినాయి. కాని భారతదేశానికి స్వాతంత్ర్యము వచ్చిన పిదప ఇట్టి హెచ్చుతగ్గుల రూపుమాపి వర్గరహిత, వర్ణరహిత సమాజాన్ని నిర్మించాలన్న గాంధీమహాత్ముని ఆదేశానుసారము భారత రాజ్యాంగములో 340 అధ్యాయంలో చేర్చబడింది. వెనుకబడిన వర్గాలన్నిటిని ఆర్థిక, సామాజిక వైజ్ఞానికరంగాలలో అందరితో సమానస్థాయికి అతి త్వరితముగా తేవాలని ఈ అధ్యాయంలో వివరించబడింది."

"అనాదినుండి కుట్టుపని ఒక కళగా ఒక వృత్తిగా యుండినది. ఆవృత్తిలో పనిచేయువారంతా ఏక వర్గంగాఉండేవారు. కాని రానురాను ఆ వర్గమంతా ప్రత్యేక కులంగా గూపొంది పరిమితం చేయబడింది. కుట్టు కళ మేరు కులానికి వృత్తియైపోయినది. కుట్టుపనిచేయువారు 'మేరు' వారని, పింపిలని పిలువబడినారు. తెలుగు ప్రాంతాన నివసించువారు శ్రీశైలగిరి పీఠాధిపతులైన సోమేశ్వరులు శంకర దానయ్యగారి శిష్యులై 'మేరు'వారను పేరు గాంచినారు మహారాష్ట్ర ప్రాంతపు నామభక్తాగ్రేసరుడైన నాందేవ మహాత్ముని సాంప్రదాయులై పింపిలయి పోయినారు ప్రాంతీయ భేదాలవల్ల నేమి సాంప్రదాయ విభిన్నతవల్ల నేమి ఒకరితో నొకరికి చాలవరకు సంబంధములు దూరమైనవనే చెప్పవచ్చును. కాని ఆచార వ్యవహారముల యందు, సాంఘిక మనస్తత్వమందు ఇరువురిలో యేమంత తేడా కానబడదు. ఒక తల్లికొడుకులు వేరు వేరుపాఠశాలలలో విద్యాభ్యాస మొనర్చిన యెడల వచ్చు భేదములంత మాత్రమే వీరి భేదము. ఏకోదరులైన ఈ ఇరువురు సోదరులు సమష్టి క్షేమాభివృద్ధులకై పాటుపడెదరు గాక!"

"ఆర్థిక లోపమువల్ల నేమి, విద్యారాహిత్యమువల్ల నేమి' వీరి సాంఘికాచారాలు, చాల విచారకరమైన అవస్థలోనున్నవి. కొన్ని దురాచారాలవల్ల సంఘములో వీరికి తగినంత గౌరవము లేదు. విద్యావంతులు మేము ఫలానివారమని చెప్పుకొనుటకు కూడా సిగ్గుపడుతున్నారు. ఇది చాల శోచనీయము. ఈపరిస్థితిని నిజముగా విద్యావంతులే సరిదిద్దగలరు."

కుట్టుకళ వృత్తిగాకల్గిన మేరువారు లేక, పింపిలి మనదేశం మూలమూలల యందున్నారు. వీరేకాక వేరే కులములవారుకూడా ఈ వృత్తిని తమ జీవనోపాధిగా చేసుకున్నారు. కుట్టు వృత్తిలో మేరు వారెట్టి ఇక్కట్టుల నెదుర్కొనుచున్నారో, ఆవృత్తి నవలంబించు ఇతరులు కూడా ఆ స్థితి యందేయున్నారు. మనకులానికి ప్రాతిపదికయే వృత్తి యగునప్పుడు ఈనాడు మనవృత్తి నవలంబించు సోదరులందరి సౌకర్యాలు ఒకటేయైనప్పుడు మనము వీరందరి యోగక్షేమాల గురించి ఆలోచించవలయును, అప్పుడే భారత ప్రజలందరుఒక్కటి. భారతదేశము అఖండము అను మన ఆశయము సిద్ధించగలదు.

పట్టణాలలో బట్టలు కుట్టించువారు పరిమితావస్థలోకి వచ్చినారు. పాపము పల్లెటూరివారికి బట్టలు తొడుక్కొను అవకాశము లేదు. అర్ధనగ్నావస్థలోనున్న పల్లెటూరిసోదరులంతా వొంటి నిండా బట్ట ధరించాలంటే పల్లెపల్లెలో నివసించే మేరువారికిబట్టలభించాలి పల్లెటూరి కోమటి విపరీతమైన ధరలు రైతుకు భరించరానివిగా మారుతున్నాయి. తయ్యారు బట్టలు అంగడిలో సులభంగా అమ్మకం మనం కళ్ళారా చూస్తున్నాము.

ప్రభుత్వావసరాలకు కావలసిన డ్రెస్సులు కంట్రాక్టర్లద్వారా సప్లయి చేయబడుటయు, ప్రభుత్వము వీరిని నిరుత్సాహపరిచి నేరుగాకుట్టుపనివారికే ఆ పని లభించునట్లు చేయవలయును. కూలీకి ప్రభుత్వానికి మధ్య దళారి ఎంత తొందరగాఅంత మెందిన దేశాని కంత మేలు.

మన వృత్తి నభివృద్ధి పరచటానికి, వృత్తిని మనపొట్టకోసం వినియోగించుకోవటానికి మనకు బట్ట, మిషన్లు కత్తెరలు వగైరాలుకావాలి. మనం సహకార మార్గాన ఎంతధనము జమ చేసుకుంటామో దానికి పదిరెట్లవరకు ప్రభుత్వంనుంచి మనకు అప్పు ఇవ్వబడుతుంది. మనప్రభుత్వం మన మేలుకోసం మనకుపైనచెప్పిన కాశాలు కల్గిస్తున్నది.

లోగడ మనకు సింగర్ పథ్ కంపెనీలనుంచి మిషనులు కిస్తులపై దొరుకుతూ వుండినవి. ఇప్పుడు ప్రభుత్వ సహాయంవల్ల మన కేంద్రంనుంచి మన వారందరికి కిస్తులమీద జమానతు తీసుకొని ఇవ్వవచ్చును. మిషనుకు కొంత బట్టకూడా ఇచ్చిన యెడల మనవారి ఆర్థికస్థితి కొద్దికాలంలోనే అభివృద్ధి చెందుతుంది.

పై పరిస్థితి గమనించిన పిదప సహకార మార్గమొక్కటే మన ఆర్థిక సమస్యను పరిష్కరించుటకు చక్కని మార్గమని తోస్తున్నది. పెట్టుబడిదారు దయాదాక్షిణ్యంతో నిమిత్తము లేక, ప్రభుత్వ రక్షణ, సహాయముకల్గి, పని చేయు కూలీలకందరికి చేతినిండా పని లభించి, వచ్చినలాభము అందరికి సమానముగదొరుకు విశిష్టమైన మార్గమిదొక్కటే!

మనలో విద్యావంతుల సంఖ్య అతి స్వల్పము. ఉన్నత విద్యనందిన కొద్దిమందికి ఉద్యోగాలు లేక ఎందుకు చదివితి మాయని పశ్చాత్తాపపడుతున్నారు. ఇప్పుడు వెనుకబడిన వర్గాల సమాఖ్యపక్షాన మన విద్యార్థులందరికి స్కాలర్ షిప్పులు దొరుకుతున్నాయి. అందుకు కేటాయించిన ధనం చాలా స్వల్పం. అది మన అవసరాలకేమాత్రం సరిపోదు. ఇంకా అధికంగా డబ్బు రావాలి! మరి చదువుకున్న వారికి ఉద్యోగాలు మొదలగు పనులు లభించాలి. ఇందుకు వెనుకబడిన వర్గాల సమాఖ్య కృషిచేస్తుందనిఆశిస్తున్నాను. ఆంధ్రోద్యమము నాటినుండి నేటివరకు తెలంగాణా ప్రజలకు యెంతో సేవ చేసిన అనుభవజ్ఞులు శ్రీ బొజ్జం నర్సిములుగారు వెనుకబడిన జాతుల హయిద్రాబాద్ శాఖకు అధ్యక్షులు. వారి కృషివల్ల వెనుకబడిన జాతుల ఉద్యమం ఈస్థితికి వచ్చింది. అయితే అందులోని వారమైన మనము దానినిఅన్ని విధాల బలపరచినప్పుడే తోటివారితో ఐక్యభావంతో అందరు కల్సి కృషి చేసినప్పుడే మన మనుగడ సౌరవేర గలదు.

జిల్లాలలో హైస్కూలు వరకు చదివిన మన విద్యార్థులు ఆర్థిక శక్తిలేక ఉన్నతవిద్యకై పైకి రాకుండా ఆగిపోయినారు. వారికై ఒక హాస్టల్ నిర్మాణము జరిగినచో మనమెంతో అభివృద్ధికి రావలము. అందుకు ఉదార గుణసంపన్నులైన మీరంతా చేయూతనిచ్చినచో అందుకై తగు కృషి చేయబడగలదు.

రాత్రి పాఠశాలల ద్వారా, గ్రంథాలయాల ద్వారా కూలీ పని చేసుకొనువారికి, పెద్ద వారికి విద్య గరపవచ్చును. ఆడపిల్లల విద్యవిషయంలో మనము చాల అలక్ష్యము చేయుచున్నాము మనజనాభాలో అర్ధభాగము వీరు. మనను కన్నవారికే విద్య లేనిచో వారి సంతానము స్థితి యే విధముగ నుండునో వేరుగ చెప్పి నక్కరలేదు. ఇంతెందుకు చదువుకున్న తల్లి సంతానము చదువురాని తల్లి సంతానంలో ఉండి చెడాను మీరే గ్రహించగలరు.

మనలోని సాంఘిక దురాచారాలను వీలైనంత త్వరలో మానుకోవలసియున్నది. కొన్ని ఆర్థిక హైన్యంవల్ల, మరికొన్ని అనాదినుండి వచ్చే విడువని ఆచారాలు, ఇందులో త్రాగడం, బాల్య వివాహాలు, కారణం లేని విడాకులు వగైరాలు. సమాజం త్వరత్వరగా ముందుకుపోతున్నది. మనం అందరితో సమానం కావాలంటే, అందరిలోను ఉచిత గౌరవము మనకి ప్రాప్తించాలంటే అందరివలెనే మనం కూడా మారాలి. మనలో విద్యయను వెలుగు ప్రవేశించినయెడల ఈ చీకట్లన్ని వాటంతటనే మటుమాయంకాగలవు. అయితే యిప్పటి నుండే ఈ దురాచారాల తరిమివేయుటకు మనం పూనుకోవాలి!

మనకు కావలసింది కూడు గుడ్డ, మన పిల్లలకు విద్య చదువుకున్నవారి కుద్యోగం, మనవృత్తికి రక్షణ ఈవిధంగానే అన్ని వెనుకబడ్డ తెగలవారికి కావాలి. అంతా బీదలే మనం రాజకీయపార్టీల మోహంలోపడి చీలికలు తెచ్చుకోవద్దు. అట్లని మనమే ఒక పార్టీగా తయారు కానవసరంలేదు. మనకి రాజకీయాలు చేతగావు. మనం నిర్మాణాత్మకంగా కృషిచేస్తాము. మన క్షేమం ఎవరిద్వారా జర్గుతుందోవారిని మనం బలపరచవచ్చు. మనం మాత్రం అందరినీ జాగ్రత్తగా పరిశీలిస్తూ, మనలో చీలికలురాకుండా సమష్టి కృషి చేస్తే అనతి కాలంలో మనం బాగుపడతాం!

గాంధి మహాత్ముడు దరిద్ర నారాయణునికోసం స్వరాజ్యం కావాల్సన్నాడు. అందుకే అతిహీనదశలోనున్న హరిజనుల ఉద్ధరణకు వారికి ప్రత్యేక రక్షణ! అందుకే మనలాటి వెనుకబడిన వారికై రాజ్యాంగంలో ప్రత్యేక సవరణ! మనం నిర్మాణాత్మకంగా మన ఆర్థికస్థితిని బాగుపరచుకోటానికి మాత్రమే ముందడుగువేద్దాం!

అందుకై మనలో సంఘటనా శక్తి రావాలి. నీతి, కట్టుబాటుకల్గిన యువకులు కార్యకర్తలు నిష్కామంగా ఈ గురుతర బాధ్యతను వహించాలి. యువకులు దేశానికి వెడి త్తురు, భారతస్వాతంత్ర్య సమరంలో యువకుల, విద్యార్థుల పాత్రలు సువర్ణాక్షరాలతో లిఖించబడినాయి. యేసంస్థయైనా సుశిక్షితులైన యువకార్యకర్తల చేతుల్లో నేతీర్చిదిద్దినట్లుగా రూపొందుతుంది.

ఏసంస్థకైనా, ఏ ఘనకార్యానికైనా ధనం చెన్నెముకవంటిది. చక్కనికార్యకర్తలతోబాటు ఉదారులైన ధనికులు కూడా వెనుకనుండాలి. గాంధీ మహాత్ముని స్వరాజ్యోద్యమానికి ఎందరో ధనికులు తమ కర్తవ్యాన్ని నిర్వహించి దేశభక్తిని ప్రదర్శించారు, ధనవంతులు తమ ధనానికి ట్రస్టీలు మాత్రమే యని భావింతురుగాక! దేశక్షేమానికి కావలసిన ఏమహా కార్యానికికూడా ధనిక వర్గపు సహకారము లేకపోలేదు. ధనికులను ద్వేషించి, విరోధపడిన దానికన్న తగువిధముగా వారిని ఉపయోగించుకోవడం సముచితం ఇలా యువకులు: ధనికులుకల్సి పని చేసినచో మన మేరువారి భాగ్యము పండినట్లేయని భావించవచ్చును.

ప్రభుత్వమువారు కూడా మనవిషయంలో ఎంతో సదవకాశము కల్గించియున్నారు. వివిధ వృత్తులుగల వ్యక్తులను ప్రోత్సహించు కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ శాఖవారిని మన సమిష్టిని ప్రోత్సహించవలసినదిగా మనము కోరవచ్చును. సహకార మార్గమున సాగుతున్న మన సంఘటనను షెడరేషన్ ఆఫ్ ఇండస్ట్రియల్ కోఆపరేటివ్స్ వారు తప్పక ప్రోత్సహించగలరు.

స్వాతంత్ర్యము రాజకీయముగా మనకు లభించినదిగాని ఆర్థికంగా మన దేశపు అధిక సంఖ్యాకులు హీనస్థితిలోనున్నారు. రైతుకు భూమి లేదు. భూమికి నీరులేదు, వృత్తులకుప్రోత్సాహము రక్షణలులేవు. మొట్ట మొదటి పంచవర్ష ప్రణాళిక అధిక సంఖ్యాకులైన రైతు సమస్యను తీర్చుచున్నది. జమీందారీ, జాగీర్దారీ రద్దుతో భూమి పంపకం తీవ్రంగా సాగుతున్నది. కోట్ల కొలది ద్రవ్యము వెచ్చించి పెద్ద పెద్ద ప్రాజెక్టులను ప్రభుత్వము నిర్మించినది. దానివల్ల లక్షల యకరాల భూమి సాగులోకివచ్చి దేశపు ఆహార పరిస్థితి స్థిమితపడగలదు. రైతు ఆర్థికముగా బాగుపడగలడు. అదేవిధముగ రెండవ పంచవర్ష ప్రణాళిక మరబోటి వృత్తులకు కుటీరపరిశ్రమలకు సంబంధించినది. విశేష జనాభాకలిగిన భారతదేశంలో భూమి అందరికి లభించదు. కాబట్టి వీలైనన్ని చేతివనులను, వృత్తులను ప్రోత్సహించి వాటికి రక్షణకల్పించటయే ప్రభుత్వోద్దేశ్యము. చేనేత పారిశ్రామికులకు ప్రభుత్వము కోట్ల ద్రవ్యము నిచ్చుచున్నది. మనకు కూడా అదేవిధమగు ప్రోత్సాహము లభించగలదని దృఢముగా నమ్ముతున్నాను.

మన పంచవర్ష ప్రణాళికల నమలు పరచుటలో పూర్తిగా ప్రభుత్వముతో సహకరించుట మనధర్మము ఏ వర్గమున కావర్గము సంఘటితమై ప్రభుత్వము తలపెట్టిన పథకముల నమలుపరిచితాము భాగుపడి దేశనంపదను, ఆర్థిక పరిస్థితిని బాగుపరచుటయే దేశాభిమానుల విధి! అందుచే మన నంఘ మొక్క నిర్మాణము, ఈనమాదేశమునకు పరమార్థము! పంచవర్ష ప్రణాళికను రాజకీయాలకు అతీతమైన ఒక పథకంగా తీసుకొని అన్ని రాజకీయ పక్షాలవారు తమతమ విభేదాలు వీడి ప్రభుత్

గ్రామ వార్తలు

వైశ్య విద్యా సంఘము

జగిత్యాల, జూన్ 7

18-5-54 తేదీనాడు కానుమ శివరాజుసుప్త గారి ఆనంద ఆయుర్వేద నిలయగృహములో వైశ్య యువకుల సమావేశము కావింపబడినది. ముఖ్యముగా వైశ్య ప్రభుత్వ ఉద్యోగులు ఆహ్వానింపబడినారు. వైశ్యులలో ఉన్నత విద్యా ప్రచారము నిమిత్తము ఈసంస్థ స్థాపించబడినది.

జగిత్యాల తాలూకాలోని వైశ్య బీద విద్యార్థులు మెట్రిక్‌లో ఉత్తమ శ్రేణియందు ఉత్తీర్ణులైన వారికి ఇంటర్ విద్యాభ్యాసము నిమిత్తము సంఘ శక్తికొలది ద్రవ్య సహాయము చేయబడును.

జగిత్యాల వైశ్య విద్యా సంఘము స్థిర ఒకపంథ స్థాపించబడినది. ఈ జరువ జరుపారించిన ప్రకారము తాత్కాలిక కార్యనిర్వాహక వర్గము ఎన్నుకొనబడినది.

అధ్యక్షులు: కానుమ శివరాజసుప్త కార్యదర్శి: శ్రీ జవ్వాజి మల్లేశము సుప్త, కోశాధికారి: శ్రీ ఆర్. కాశీనాథము సుప్త, సభ్యులు: శ్రీయుతులు జయశెట్టి లక్ష్మీరాజసుప్త, యస్. సత్యనారాయణ, యస్. వి. సంగయ్య సుప్త, కానుమశంకరయ్య, జి.యస్. మూర్తి, చందాదారులు, ద్రవ్య సహాయము చేసినవారలు ప్రోసు కాగానే మళ్ళీ ఎన్నికలు జరుపబడును.

విశ్వకర్మహాస్టల్ కార్యవర్గ సమావేశం

భువనగిరి, జూన్ 7

29-5-1954 రోజున పై హాస్టల్‌నూతనకార్యవర్గ సమావేశము, శ్రీ ఫరీదుమిర్జా సోషల్ నర్సీను స్పెషల్ ఆఫీసర్ గారి అధ్యక్షతనజరుపబడినది. ప్రభుత్వమొసంగిన 500- రూపాయిలగ్రాంటును 1954నుండి 1955వరకు వినియోగపరచుటకు చర్చించి తీర్మానించబడి-ది. ప్రభుత్వమొసంగినద్రవ్యమును కంటె ఎక్కువ ఆశించుటకు చరిచాలుగాను లేక విరాళముగాను ప్రోసుచేయుటకు తీర్మానించబడినది. రాత్రి (10) గంటలకు సమావేశము ముగిసెను.

పి. ఎస్. పి. శాఖా స్థాపన

కల్వకుర్తి, జూన్ 7

కొండారెడ్డిపల్లి గ్రామము తా॥ కల్వకుర్తిలో రైతులు, కూలీలు ప్రజా సోషలిస్టు పార్టీ కార్యాలయము స్థాపించినారు. రైతుకూలీలు ఉత్సాహముతో గ్రామములో రెండు చేదుడు బావులు త్రవ్వినారు, రెండు రోజులలో పూర్తిచేసి నీళ్ళు పడనట్లు చేసినారు. మునుపు ఈగ్రామములోనీళ్ళుకయిబ్బంది వుండెను. యిప్పుడు నీళ్ళు సరిపడుచున్నవి.

హైస్కూలు భవనం

నాగర్‌కర్నూల్, జూన్ 7

శ్రీ ఆర్. నత్యనారాయణగారిలా తెలుపుచున్నారు.

మా గ్రామములో మాధ్యమిక పాఠశాలవుండెను. తాలూకా కేంద్రస్థానమగుటచే ఉన్నత పాఠశాల అత్యవసరము అందుకు తగిన భవనము నిర్మించుటకై స్కూలుకమిటీ స్థాపించి తద్వారా గ్రామాదుల్లో విరివిగా విరాళాలు సేకరించారు. తాలూకా కేంద్రములో హైస్కూలు ఏర్పడుతుందని తమ బాలురు దూరము వెళ్ళనక్కర లేదనే ఆశతో ఉదారులు విరివిగా చందాలిచ్చారు. కాని రెండు సంవత్సరములు దాటినను భవన నిర్మాణ కార్యక్రమము ప్రారంభము కానందునప్రస్తుతము వివిధ ధర్మసత్రాలలో నడుపబడుచున్న హైస్కూలు తరగతులుకూడ ఎగిరిపోయేస్థితి ఏర్పడినది.

ఇంతకు ప్రోగైన చందాద్రవ్యము ఏమైనదో ఎవరుఖర్చు పెట్టగో అర్థం కాక ప్రజలు ఆందోళన చెందుచున్నారు. యీ విషయంలో విద్యాశాఖవారు కలుగజేసుక అనువైన చర్య తీసుక ప్రజాందోళనను దూరము చేయగలరని కోరుచున్నాను.

నూతనముగావిద్యాసంఘంశ్రీయుత కె. జనార్దన్‌రెడ్డి ఎం. పి. బి. బ్రహ్మారెడ్డి ఎం. ఎల్. ఏ గారల నాయకత్వంక్రింద స్థాపించబడి హైస్కూలు భవన నిర్మాణమునకై తగుకృషి చేయుచున్నారు.

కావున ఉదారులగు వారు భవన నిర్మాణమునకై తగు సహాయం చేయగలరని ప్రార్థిస్తున్నాను లేనిచో హైస్కూలు స్థాపన జరుగుట దుర్లభము.

గద్వాల వార్తలు

గద్వాల, 5-6-54

గద్వాల మున్సిపాలిటీనుండి 12 వ వార్డుకు జరుగవలసిన ఉపయెన్నికలలో కాంగ్రెసుపక్షాన శ్రీ పి. భీకున్న వకీలు తిప్పారెడ్డి) డమ్మీగారలును, పి.డి.ఎఫ్. పార్టీనుండి లక్ష్మీరెడ్డిగారును పోటీ చేశారు.

ఎన్నికలు పోటీయుండిన యడల యీనెల 12న తేదిన యిచట జరుగవలసియుండెను. కాని ముస్లిం కిముస్లిం రు 12వ వార్డువారు కానందున యీ దినమునుస్కూలీనీలో హయిద్రాబాదు మునిసిపల్ మరియు టౌన్ కమిటీ చట్టమందిలి సెక్షన్‌లు 21,22ల ప్రకారంగా నామినేషనులు పూరింపబడనందున త్రోసివేసినవారు. ఉపయెన్నికలు నిలబడిపోయినవి.

అసత్యవార్త ఖండన

నాగర్‌కర్నూల్, జూన్ 7

నాగర్‌కర్నూల్ తా॥ కాంగ్రెస్ సమితి అధ్యక్షులునత్యనారాయణగౌడ్ ఈ విధంగా తెలుపుచున్నారు.

మోటారు ప్రమాదం అనే శీర్షికక్రింద వ్రాయబడ్డ విషయాలలోనాకే మాత్రం సంబంధము లేదు. ఇది కేవలము సత్యదూరము నాగర్‌కర్నూల్‌లో నాకు స్వంతగృహము లేదు కాంగ్రెస్ కార్యాలయములో నివాసం చేస్తున్న నాకు జీపుకారులు భవనాలున్నాయనడం సరికాదు.

జాతీయ మాధ్యమిక పాఠశాల

నాగర్‌కర్నూల్, జూన్ 7

తేది 31-5-54 సోమవారంసాయంత్రము 5 గంటలకు జాతీయ మాధ్యమిక పాఠశాల కార్యనిర్వాహక వర్గ సభ్యుల సమావేశము బంగారయ్య స్మారక జాతీయ మాధ్యమిక పాఠశాల ఆవరణంలో జరిగినది.

1. సంవత్సర మొత్తం ఆదాయ వ్యయములపరిశీలనకొరకు ఒకఉపసంఘమును నియమించి లెక్కలుపరిశీలించి 8 రోజుల్లోకమిటీకిఅందజేయుటకు తీర్మానింప బడినది. 2. వార్షిక నివేదికను కార్యదర్శిగారు చదివి వినిపించిన తదుపరి ఉపసంఘము వారికి దానిని పరిశీలించి సక్రమపద్ధతిపైన తయారుచేసి అచ్చువేయించుటకు అధికార మివ్వనైనది. 3. ఉపాధ్యాయుల నియామకాన్ని గురించి రాబడిన, రాబోయే దరఖాస్తులను ఉపసంఘసభ్యుల సలహా నుసారము కార్యదర్శిగారు పరిశీలించి నియమించగలరు. 4. బడిశుల్కమును గురించి రెండవతరగతి మొదలుకొని 7 వ తరగతివరకు 8 అణాలు మొదలుకొని 2 రూపాయలవరకు హెచ్చింపనైనది. 5. పాఠశాల కడు కట్టుదిట్టములతో నడుపడానికిగాను ఒక నియమావళిని కార్యదర్శిగారు ప్రవేశపెట్టగా వారముగడువులో ఒకఉపసంఘము దానిని పరిశీలించి నివేదించుటకు ఏర్పాటు చేయనైనది.

నిరక్షరాస్యతా నిర్మూలనోద్యమము

భువనగిరి, జూన్ 7

నల్లగొండజిల్లాలోని వివిధ ప్రదేశములందు పనిచేయుచున్న భువనగిరి వాస్తవ్యులయిన ఉపాధ్యాయబృందం నేడు శ్రీ ఎన్. సత్తయ్య, బి.ఏ., బి.ఇడి., గారి గృహంలో సమావేశమై శ్రీ పి. మల్లారెడ్డి డిప్టీ ఇనస్పెక్టర్ భువనగిరి- గారి అధ్యక్షతన పై ఉద్యమమును సాధించుటకు ఈక్రింది కార్యక్రమ మేర్పాటుచేసికొనెను.

1. నిరక్షరాస్యులకు ఈ సంవత్సరపు సెలవులలో కనీసం తమ పేర్లు వ్రాయనేర్పి విద్యాభ్యాసానికై ప్రోత్సహించుట.

2: ఉపాధ్యాయులందరు రెండు జట్లుగా యేర్పడి ఉద్యమమును శ్రీ పి. బాలయ్య. గంగరాజునారాయణగార్ల ఆధ్వర్యమున జరుపుట.

3. ఈ ఉద్యమమును 4 రోజుల వరకు జరుపవలయును.

ఇట్లు నిరక్షరాస్యతా నిర్మూలనకై కృషిసలిపి పౌరులను ఉత్తమ పౌరులనుగా జేయుటయె ముఖ్యోద్దేశంగా నించి వేనవి సెలవులను విని యోగించుట.

బిక్నూరు బేసికు ట్రైనింగ్ సెంటరు

బిక్నూరు జూన్ 7

నిజామాబాదుజిల్లాలోని బిక్నూరు నందు బేసికుట్రైనింగు విద్యాలయము గలదు. నేనాగ్రాం ఆశ్రమములో నూతన విద్యావిధానమున ట్రైనింగు పొందిన ఉపాధ్యాయులీ విద్యాలయమును నడుపుచున్నారు. రాష్ట్రములోని విద్యాశాఖ యొక్క ఉపాధ్యాయులు ఇచ్చటికి ట్రైనింగు నిమిత్తము పంపబడుచున్నారు. గాంధీ తత్వము ప్రకారము నూతన ప్రబోధమును గలిగించి సత్యము అహింస, ఖద్దరుధారణ. స్వయంసేవా పద్ధతి, మున్నగు ఆదర్శప్రాయమైన జీవిత సమస్యలకు ఇచ్చట ప్రాధాన్యము గలదు. ఈ పాఠశాల యొక్క వార్షికోత్సవమునకు విద్యాశాఖ ఉపకుంత్రిణియగు శ్రీమతి సంగం లక్ష్మీబాయిగారు ప్రత్యేకముగా పాఠశాలాధికారులచే ఆహ్వానించబడిరి. శ్రీమతిగారు బిక్నూరుకు జెల్చిన తరువాత పాఠశాలకు సంబంధించిన కొన్నిలోపములు, కార్యనిర్వాహకులపై కొన్ని ఆరోపణలు వారిదృష్టికి తేబడినవట! వానిని గురించి కొంతవరకు విచారణనలిపి తమఅధ్యక్షోపన్యాసమున ఆరోపణలను గురించి తెలుపుచు ఇవి రుజువు అయినచో నేరస్థులు జైలుకు పంపబడుదురని హెచ్చరించిరట!ఆరోపణలనుగురించి విచారణకమిటీని ఏర్పాటుచేసి విచారణీయాంశములను నిర్ణయించిరట. వానిలో కొన్ని ఈదిగువ వ్రాయబడుచున్నవి.

(1) బోధకవర్గము వారిలో కొందరికినూతనవిద్యావిధానమునందు విశ్వాసము లేదు) ట్రైనింగు పొందుటకు వచ్చినవారియెడుట తమ అభిప్రాయమును స్పష్టపరుచుట.

(2) ప్రధానాధికారి నెలలో విశేష భాగము తమవ్యక్తి ఉద్యోగ ధర్మమును వదలి హయిద్రాబాదులో గడుపుట, నగరమునున్న దినముల హాజీరిజిస్టరులో సూచించుచు సంతకము చేయుట.

(3) అనవసరమైన వ్యయముల బాబుకు వ్యయము చేయబడినట్లు తప్పు లెక్కలు వ్రాయుట.

(4) లంచగొండితనమును ప్రోత్సహించుట, ఉపాధ్యాయులకు సకాలమున జీతములురానందున చందారూపమగ ద్రవ్యమును ప్రోగుచేసి లంచములనిచ్చి జీతములు జారీచేయించుట.

ఈనిందలు ఆరోపణలు ఎంతవరకు వాస్తవిక మైనవియో విచారించుటకేర్పడిన కమిటీవారు తమ నివేదికను ఉపకుంత్రిణి గారి ఆదేశానుసారము సమర్పించిరట! ఈనివేదికపైన ఎట్టిచర్య గైకొనబడునో చూడవలసియున్నది. ఆరోపణలు వాస్తవికమైనచో నేరస్థులకు తగినశిక్షవిధించుట లేదంటే ఆరోపణలు చేసినవారినిగురించి క్రమశిక్షణా చర్య జరుపుట అవసరము. నిష్పాక్షికముగా విచారణ ఫలితములు తేల్చబడవలెను. లేకున్న ఉత్తమసంస్థకు గొడ్డలిపెట్టుఅగును. అను అభిప్రాయము ఈ ప్రాంతములో వ్యాపించి యున్నది.

(ఒ. వి.)

భారత గ్రామీణవిద్యా సంస్కరణ

డెన్మార్కు పద్ధతులను పరిశీలించడానికి విద్యావేత్తల ప్రయాణం

న్యూఢిల్లీ, జూన్ 7

డెన్మార్కులో అమలుజరుపబడుతున్న గ్రామీణ విద్యావిధానాన్ని పరిశీలించే నిమిత్తం కొందరుభారతీయ విద్యావేత్తలు త్వరలో డెన్మార్కుకు వెళ్లుతున్నారు. ఫోర్డుఫౌండేషన్ సంస్థ సహకారంతో ఇండియాప్రభుత్వ విద్యామంత్రిత్వశాఖవారు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు.

గ్రామీణవిద్యావిధానాన్ని సంస్కరించడానికి ఇండియా ప్రభుత్వము కొంతకాలంగా కృషిసాగిస్తున్నది. డెన్మార్కులోని గ్రామీణ పాఠశాల నిర్వాహకుడు డా॥ పీటర్ మెన్నిషీ ప్రభుత్వాహ్వానంపై ఇటీవల భారతదేశానికి వచ్చారు. ఆయన భారతదేశమంతటా పర్యటించి డెన్మార్కు పద్ధతులు ఈదేశానికి చాల ప్రయోజనం కలిగిస్తాయని చెప్పారు.

డెన్మార్కు వెళ్ళుతున్న భారతీయ విద్యావేత్తల బృందములో మొత్తము 18 మంది సభ్యులున్నారు. గ్రామీణ సాంఘిక, విద్యాశిక్షణ కేంద్రాల ప్రిన్సిపాలు, పశ్చిమబెంగాల్, బిహార్, బొంబాయి, రాజస్థాన్ ప్రభుత్వాల ప్రతినిధులు ఆ బృందంలో ఉన్నారు. వారు జూన్ 2 వ తేదీన బయలుదేరి వెళ్ళి సెప్టెంబరు 15 వరకు డెన్మార్కులో ఉంటారు.

అఖిల హైద్రాబాదు ప్రథమ మేరు మహాసభ

ప్రథమదినకార్యక్రమ వివరాలు

(ప్రత్యే.వి)

హయిద్రాబాద్, జూన్ 7

హయిద్రాబాదు రాష్ట్రమేరు తెగవారి విద్యా, నైతికసాంఘికాభివృద్ధికి సంబంధించిన విషయములలోచించుటకు ఈసభయొక్క మొదటిసమావేశము, ఆజమాబాద్, చార్మినార్ సిగరేటుఫ్యాక్టరీ వెనుక ఇండియన్ కెమికల్ అండ్ సార్మస్యూటికల్ ఫ్యాక్టరీ విశాలావరణములో శ్రీజి.నరసింహులుగారి అధ్యక్షతన నిన్నటినుండి సమావేశమవుతున్నది. సభామంటపము, ఆహ్వానసంఘ సభ్యులతోను, హయిద్రాబాద్, సికింద్రాబాదు, మరియు జిల్లాప్రాంతములనుండివచ్చిన ప్రతినిధులతోను, ప్రేక్షకులతోను సుమారు 3 వేల జనలతో క్రిక్కిరిసి మేరులకార్యోత్సాహమును ప్రకటించుచుండెను. ఆహ్వానసంఘ సభ్యుల, మరియు ప్రతినిధులవనతి ఏర్పాటు చక్కగా చేయబడియుండెను.

సభాకార్యక్రమము, స్వచ్ఛంద సేవకులు, సేవకురాండ్రుడ్రిల్లు, పోలీసు బ్యాండుచేయగా, శ్రీ ఎస్.ఆర్.గుంటిగారు జండావందనోత్సవము సలిపిరి. జాతిసంఘటన చిహ్నమే ఈపతాకమని శ్రీ గుంటిగారు పతాకము సెగరవేయుచు, క్లుప్తముగా ముచ్చటించారు.

9-30 గంటలకు, శ్రీజి.నరసింహులుగారు, సభాధ్యక్షులు శ్రీ యేపూరి బాలరాజయ్యగారు ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ నాగులపల్లి దుర్గయ్యగారు. బి. ఏ. సభాప్రారంభకులు, కార్యదర్శులచే సభావేదికకు తోడ్కొనిరాబడిరి. సభాలేదికనలంకరించినవారలలో శ్రీయుతులు వల్లూరి బసవరాజుగారు మాజీకార్మికమంత్రి, ఆర్.కె. వాసుదేవ మొదల్యారు కిషింద్రాబాదు (మాజీమేయరు, గోపీదేవ శాస్త్రి(మద్రాసు),బొజ్జంనరసింహులు కృష్ణస్వామి ముదిరాజు, అరిగెరామస్వామిగారలు ముఖ్యులు.

శ్రీ యేపూరి బాలరాజయ్యగారు తమఆహ్వానసంఘాధ్యక్షోపన్యాసమును శ్రీ నాగులపల్లి దుర్గయ్యిగారు తమ ప్రారంభోపన్యాసమును, శ్రీ జి.నరసింహులుగారు అధ్యక్షోపన్యాసమును, క్రమముగా నొకరితరువాత నొకరు చదివిరి.

ప్రముఖుల ప్రసంగాలు

ఆతరువాత, ప్రముఖుల సంచేతపూర్వక ఉపన్యాసములు మొదలైనవి. ప్రప్రథమముశ్రీబొజ్జంనరసింహులుగారు తమ ఆశీస్సులనందిచుచు ఉపన్యసించిరి. వెనుకబడియున్న జాతులనుపైకి తీసుకొనివచ్చినప్పుడే జాతి దేశము మొత్తముఅభివృద్ధిజెందునని యోముఖ్యముగా వెనుకబడియున్న జాతులలో అంతర్వివాహములవసరమనియు నుడివిరి.శ్రీబనవరాజుగారు ఉపన్యసించుచు ఇది యంత్ర యుగమనియు, పరిశ్రమలలోకులబేధములుండరాదనియు, కొందరు ఎక్కువజాతికి చెందినవారనిపించుకొను స్వార్థపరులు వెనుకబడియున్నవారిని పైకెత్తుటకు లేదనియు, సాంఘిక, ఆర్థికస్వాతంత్ర్యము కలిగినప్పుడే దేశస్వాతంత్ర్యము పూర్తియగునని యు పలికిరి. 'గీత'లోనిస్వధర్మపదమును నిర్వచించుచు, మేరులుక్షత్రియులనిపించుకొనదలచినచో, క్షత్రియ ధర్మముకలిగి యుండవలెననియు,శ్రీగోపీదేవశాస్త్రిగారుపన్యసించిరి. తరువాత శ్రీ ఆర్. కె. వాసుదేవమొదల్యారు, కృష్ణస్వామి ముదిరాజు, ఉప్పరసంఘాధ్యక్షులు శ్రీవెంకటాచారి, కొండాలక్ష్మణ్, అరిగెరామస్వామి, డాక్టర్ చెన్నారెడ్డి (ఆహారశాఖమంత్రి) బి. వెంకటస్వామి ముదిరాజుగారలు గూడ ఉపన్యసించిరి. ధోరణులుపేర్వేరైనను, వీరందరు వృత్తులబట్టి వివిధ కులములు బయలుదేరినవనియు, వృత్తి నిర్వహణందు కులబేధములుండరాదనియు, భారతీయులందరు ఒక జాతి యనియు, జాతిఅభివృద్ధిజెందవలయునన్న, అదిసాంఘికముగాను ఆర్థికముగాను బలవత్తరమై యుండవలయునను విషయమును నొక్కివక్కాణించిరి స్వాతంత్ర్య సంపాదనయందు జైళ్ళకుపోయి త్యాగములు చేసినట్లు నారిలో వెనుకబడియున్న జాతులవారే అధికముగా నుండిరని శ్రీ కొండాలక్ష్మణుగారును, ప్రజాస్వామిక ప్రభుత్వమున అన్నిశాఖలవారు భాగుపడవలయునని డా॥ చెన్నారెడ్డిగారు నుడివిరి.

ప్రతినిధులకు ప్రేక్షకులకు ఆహ్వాన సంఘమువారు భోజనమును ఏర్పాటు చేసిరి.

సోవియెట్ ఆర్థికవిధానం

పోలెండు నుండి వచ్చిన శరణార్థుల వివరణ

స్టాక్‌హోమ్, జూన్ 7

పెద్ద ఉద్యోగాలలో వారిని చిన్న ఉద్యోగాలలోకి మార్చి వారిచేత అదే పని చేయించి సోవియెట్ ప్రభుత్వం వారిపైన ఆర్థిక భారాన్ని రుద్దుతున్నదని పోలెండు నుంచి వచ్చిన శరణార్థులు తెలియజేసున్నారు. పనివారల అసమర్థతకు శిక్షగానైతేనేమి ఉత్పత్తి ఖర్చుల భారాన్ని భర్తీ జేసుకోడానికైతేనేమి, కమ్యూనిస్టులు అవలంబించే నిర్బంధనిధానం ఇలా ఉందనికూడా ఆశరణార్థులు అంటున్నారు. సున్నపు గనులలోను, ఇతర పరిశ్రమలలోను పని చేసేవారి జీతాలు ఈవిధంగానే తగ్గించబడినాయి. ఎక్కువ ఉపయోగకరంగా ఉంటుందనుకొనిన వస్తువుల ధరల తగ్గింపు ఇంతవల్ల నిరుపయోగమైపోయింది. వస్తువులధరలు తగ్గించబడినా పోలండులోని సాధారణపౌరునికి అవి తలకుమించినవయ్యాయి.

హయిద్రాబాదు జిల్లా కాంగ్రెసు కమిటీ

హయిద్రాబాద్, జూన్ 7

ది 3 జూన్ 54 సాయంత్రము 4 గంటలకు హయిద్రాబాదు జిల్లా కాంగ్రెసు కమిటీ కార్యవర్గ సమావేశము సుల్తాన్‌బజార్ కార్యాలయములో శ్రీ భోజరెడ్డిగారి అధ్యక్షతన జరిగినది. ఎజండాలో అన్నిజిల్లాకంటె ప్రాముఖ్యం వహించినది రాజకీయములకంటె నిర్మాణయుత కార్యక్రమము. ఈవిషయమై జిల్లాకార్యకర్తలందరు ఏకగ్రీవముగా పనిచేయు నంకిద్ధతను క్రియారూపమున చేయ చూపినారు.

మహిళాసమావేశం

శ్రీమతి సుమనాబాయి బి.ఏ.బి.జి. గారి అధ్యక్షతన మహిళాసభ సమావేశమైనది.చుబుపురు నారీమణులు, కొందరు తెలుగులోను, కొందరు హిందీలోను వ్రాతపూర్వక ఉపన్యాసములు చదివిరి. విద్యతోపాటు వృత్తివిద్య గూడా ఆవసరమనియు, మన ప్రభుత్వము ఇప్పట్లకగిన ఏర్పాటులుచేయుచున్నదనియు శ్రీమతి సంఘం లక్ష్మీబాయమ్మగారు, విద్యాశాఖ ఉపమంత్రిగారు ఉపన్యసించిరి. స్త్రీపురుషులు సమానముగా పనిచేయుచు, జీవనము సంపాదించుకొనువారగుటచే ముఖ్యముగా మేరుతెగలో నిరుద్యోగము లేదని ఉపమంత్రిగారనిరి.

విషయనిర్ణయ సభ

మహిళా సభానంతరము విషయ నిర్ణయసభ సమావేశమైనది.

"హయిద్రాబాదు ప్రభుత్వవిద్యా సంస్థలో, ముఖ్యముగా టెక్నికల్ సంస్థలో వెనుకబడియున్న విద్యార్థులకు ప్రత్యేక సౌకర్యములు లేవు.గత రెండు సంవత్సరాలలో ప్రత్యేకించిన స్థానాల నిర్ణయంకూడా పూర్తిగా అమలుజరుగలేదు. వెనుకబడియున్న జాతులనుద్ధరించుటకు కేటాయింపబడిన రెండు లక్షల రూపాయలు నామకార్థము మాత్రమే. ప్రభుత్వోద్యోగాలలోను, వీరికిపిలాటి ప్రత్యేకపురక్షణలు లేవు. ఇంతేకాదు, ఉద్యోగులకు వెనుకబడిన జాతులవారు కావడముచేన్యాయసమ్మతముగా దొరకవలసిన ప్రమోషనులు కూడా లభించుటలేదు. ఇది వెనుకబడియున్న జాతులవారందరి ఆందోళనకు కారణభూతమైనది. హయిద్రాబాదు ప్రభుత్వము వెనుకబడియున్న జాతుల విద్యార్థులకు ఎక్కువసీట్లనియామకము ఫీసులేకుండా జరిపించాలని,వారిఉద్యోగాలలోను సీట్లనియామకము వారికి ప్రమోషన్లు ఇవ్వవలయునని, విద్యార్థుల ఉద్యోగుల విషయములో అర్హతలను వీలైనంతవరకు సడలించి ఇంకా అధికసదనము నీరికై కేటాయించవలయునని అఖిల హయిద్రాబాదు మేరుమహాసభ తీర్మానించుచున్నది.''

ఈతీర్మానము శ్రీ కె.వి. శేషవులు గారిచే ప్రతిపాదింపబడెను. పలువురు దీనిని బలపరచుచు మాట్లాడిరి. ఇందులో ఎక్కువగా వరంగల్లు ప్రతినిధులు పాల్గొనిరి శ్రీ ఎస్.పి. గిరిగారు రెండు లక్షలకు బదులు అయిదులక్షలు ప్రత్యేకింపబడవలయునను సవరణ తెచ్చిరి. ఇదికొంత తర్జన భర్జనలకు కారణమైనను శ్రీ గిరిగారి సవరణతోఆమోదింపబడినట్లు వేదికనుండి ప్రకటింపబడినది.

ఇంతలోనాటకప్రదర్శనాది కార్యక్రమమునకు వేళగుటచే విషయనిర్ణయ కార్యక్రమము, రెండవనాటికి ఆపివేయబడినది.

నాటకప్రదర్శనముతో రాత్రిఒంటి గంటకు ప్రథమదిన కార్యక్రమము ముగిసినది,

భూదాన యజ్ఞ సభ

హయిద్రాబాద్, జూన్ 7

భారతసేవకసమాజం తిరపున జరిగిన 'విరాట్ సభ' కు శ్రీ అరిగెరామస్వామి, నల్లయిశాఖాధిప్యూటీమంత్రిగారు అధ్యక్షతవహించారు. ఈ సభ శిశాలలో జూన్ 2 న జరిగింది. సభకు చాలమంది హాజరయినారు. పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి శ్రీ జి. యస్. మేల్కోటేగారు మరియు శ్రీ శాంత్ పంచెలె గౌంకర్ మహారాజాగారు ఈ సమావేశంలో ఉపన్యసించారు.

ఆక్కడజరిగిన భూదాన ఉద్యమములో డిప్యూటీస్పీకరు శాఖామంత్రి, పబ్లిక్ వర్క్సు మరియు లేబరుమంత్రిగారలును పాల్గొన్నారు.

శ్రీ రామస్వామిగారు మాట్లాడుతూ భూదానయజ్ఞం ద్వారా మనలను మనము వుద్ధరించుకోగలమను విషయాన్ని గుర్తించాలన్నారు.

పండ్ల ఎగుమతి

న్యూఢిల్లీ, జూన్ 7

ఎగుమతిచేయడానికి అనుమతున్న అన్నిప్రాంతాలకు తాజా పండ్లు యథేచ్ఛగా ఎగుమతిచేయడానికి అనుమతించడానికి ఇండియాప్రభుత్వం నిర్ణయించినది. కొబ్బరికాయలు ఎగుమతి చేయరాదు. పాకిస్థానుకు పండ్ల ఎగుమతులు ఓపెన్ జనరల్ లైసెన్సు నెం 4 క్రింద చేయబడుతున్నాయి.

ప్రాజెక్టుల నిర్వహణకు సిబ్బంది

కొత్తఢిల్లీ, జూన్ 7

భారతదేశంలో నదీ లోయ ప్రాజెక్టులనిర్వహణకు అవసరమయిన సాంకేతికనిపుణులు దేశంలో ఎంత మంది లభ్యమవుతారో తెలుసుకోడానికి ఇండియా ప్రభుత్వ ఇరిగేషన్ శాఖవారు త్వరలోనే ఒకప్రత్యేకసంఘాన్ని నియమించనున్నారు. ఇప్పుడు అమలులోవున్న ప్రాజెక్టులనిర్వహణకు, వచ్చే15 సంవత్సరాలలో అమలుజరుపబడే ప్రాజెక్టులకు తగినంతమంది అనుభవజ్ఞులైన ఇంజనీర్లు లభ్యంకానందున ప్రభుత్వం ఈ విషయాన్ని శ్రద్ధగాపరిశీలిస్తున్నది. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలకు అవసరములున సాంకేతికసిబ్బంది లెక్కలూడ తయారుచేయబడుతుంది.

అమెరికన్ ట్రాన్స్‌మిటర్ సెట్లు

నేపాల్ గూర్ఖా పరిషత్తుకు సప్లయ్

ఖట్మండూ, జూన్ 6

నాలుగు అమెరికన్ పోర్టెబుల్ ట్రాన్సుమిటర్లు మరియు రిసీవర్ సెట్లు పట్టుబడిన కారణంగా నేడు నలుగురు గూర్ఖాపరిషత్తు వర్కర్లు అరెస్టుచేయబడినారు.

పరిషత్తు నాయకుడు జనరల్ మృగేంద్ర షంసేర్ సేరుమీద ఈమెషిన్లు వచ్చినవి. ఇతను జూన్ 4 వ తేదీన అరెస్టుచేయబడినాడు. (యు.పి.ఐ)

మేఘము పగులుట

బెల్‌గ్రేడ్, జూన్ 6

ఒక మేఘము పగిలి పడటంవలన పదిహేను మంది మునిగిపోయినారు. పెక్కు నదులు ఉప్పొంగినవి. బ్రిడ్జీలు తెగిపోయినవి. పంటలు నాశనమైనవి. యుగోస్లావియా చరిత్రలో యిట్టి సంఘటన ఎన్నడూ జరుగలేదు (యు.పి.ఐ)

అసెంబ్లీ వర్షాకాల సమావేశం

హయిద్రాబాద్, జూన్ 7

హయిద్రాబాద్ అసెంబ్లీ వర్షాకాలపు సమావేశం ఆగస్టు 18 వ తేదీనుండి ప్రారంభంకాగలదని తెలుస్తున్నది. (ఎ.ఎన్.ఎస్)

విచిత్ర సంఘటన

చిమ్మపుడి, జూన్ 4

ఈగ్రామములో రాత్రి సుమారు 3 గంటల సమయమున ఒక పందికొక్కు కోడిపుంజును పట్టిచంపివేసినది. చప్పుడు విని ఆయింటి యజమానిబెళ్ళి విడిపింద ప్రయత్నించెను. కాని అతని దెబ్బతో పందికొక్కు చనిపోయినది. దాని కాటుకు కోడిపుంజుకూడా చనిపోయినది.

నేటి రాత్రి

8 వ వారం

కుల్‌దీప్ పిక్చర్స్

'బౌలాద్'

తారలు:- నిరూపరాయ్, బాలరాజ్ సహాని, ఉషాకిరణ్,

లిబర్టి

హైద్రాబాదు.

కావలెను

తెలుగుమాతృభాష గాగల ఉపాధ్యాయినులు ఈ క్రింది యోగ్యతలు కలవారు కావలెను

(1) ట్రెయిన్డ్ సైన్సు గ్రాడ్యుయేటు (1) ట్రెయిన్డ్ మేథ మేటిక్స్ గ్రాడ్యుయేటు (1) తెలుగు పండిత్ (1) సంగీతంలో మంచి పరిజ్ఞానం కలిగి ఉన్న ట్రెయిన్డ్ మెట్రిక్యులేటు.

1954 జూన్ 15వ తేదిలోగా సర్టిఫికేట్లు మరియు తమ యోగ్యతా పత్రములతో సహా ఈదిగువ విలాసమునకు పంపుకొనవలెను "శ్రీ కొనిజెట్టి మల్లయ్య గౌరవ కార్యదర్శి సావిత్రీ కన్యా మాధ్యమిక పాఠశాల మహారాజ్ గంజ్ హయిదరాబాద్."

ఇంటర్వ్యూ తేది 22 జూన్ 1954 సమయం ఉదయం 11 గంటలు.

ది హైద్రాబాదు సహకార ఇన్స్యూరెన్సు సొసైటి లిమిటెడ్

బషీర్‌బాగ్‌రోడ్, హైద్రాబాదు-(ద.)

ప్రకటన

పై సొసైటి యొక్క పదునెనిమిదవ సామాన్య వార్షిక సమావేశము హైద్రాబాదు బషీర్‌బాగ్‌లో యీ సొసైటి హెడ్‌ఆఫీసుయందు మంగళవారము 29-6-1954 తేది 4-30 గం॥ యీ క్రిందివిషయములు చర్చించుటకుగాను సమావేశమగును.

1. 1953 సం॥ డిశెంబరు 31 వ తేదితో అంతమయ్యే సంవత్సరపు వార్షికరిపోర్టు ఆడిటెడ్ స్టేట్‌మెంట్లు ఆమోదించుటకు.

2. 1954 సం॥ డిసెంబరు 31 వ తేదితో అంతమయ్యే సంవత్సరమునకు ఆడిటర్లను నియమించి వారి వేతనము నియమించుటకు.

అమలులోవున్న పాలసీదార్లు వారుమీటింగుకు హాజరు కాదలచినయెడల వారిఉద్దేశము లిఖితపూర్వకముగా 22-6-54 తేదిన లేక అంతకుముందు యీ కార్యాలయమునకు తెలిపి తిరుగు రసీదుపొందవలెను. ఏ పాలసీదార్లు సకాలములో తెలిపి వారిపాలసీలు, తిరుగు రసీదు వారివెంట కొనివచ్చెదరో అట్టి వారుమాత్రము మీటింగుకు హాజరుకావచ్చును.

పాలసీలుతెచ్చుట అనేవిషయము సొసైటిలో పాలసీలు తాకట్టుపెట్టినవారికి చెందనేరదు. కాని యీ విషయము సొసైటీకి మీటింగుకు హాజరగుటకు తెలుపులేఖలో విశదపరచవలెను.

1953 సం॥ పదునెనిమిదవ వార్షికోత్సవరిపోర్టు ఆడిటెడ్ స్టేట్‌మెంట్లు కావలసిన పాలసీదార్లువరు వారిఉద్దేశమును సొసైటి యొక్క హెడ్‌ఆఫీసుకు 23-6-54 తేది తరువాత లిఖితపూర్వకముగా తెలిపినయెడల వారు పొందగలరు.

బోర్డువారి ఆజ్ఞప్రకారము

యస్. చందన్

జనరల్ మేనేజరు సెక్రెటరీస్థానే.

నేటి రాత్రి నేటి రాత్రి

రెండు నృత్యములు గేవాకలర్‌లో

బసంత్ పిక్చర్స్ వారి

అలిబాబ మరియు నలుబది దొంగలు

తారలు:- షకీల, మహిపాల్, బి. యం. వ్యాస్.

స్టేట్ టాకీస్ దిల్షాద్ టాకీస్

హయిద్రాబాదు. హయిద్రాబాదు.

దీపక్ మహల్

నారాయణగూడ.

టెండరు ప్రకటన

ఈ దిగువ పనులకు మరమ్మతు నిమిత్తము దిగువ తెలిపిన ప్రకారము సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు 15-6-54 తేది సాయంత్రం 4 30

నేటి నిత్యవ్యాపారాలు

గుబ్బాబుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు
(కల్దారు రేట్లు)
హైద్రాబాద్ 7-6-1954

120 రేట్లు వల్లాఒక్కంటికి	
పత్తి	115-0-0 145-0-0
తువర్లు	23-0-0 25-0-0
జొన్న బియ్యం	40-8-0 43-0-0
నెంబర్లు	44-8-0 48-0-0
సాంబర్లు	53-8-0 59-0-0
సూకలు	24-0-0 35-0-0
గోధుమలు	53-0-0 59-0-0
కందులు పెద్దవి	24-0-0 26-5-0
కందులు చిన్నవి	21-0-0 22-5-0
మినుములు	35-0-0 36-8-0
లంకలు	24-8-0 25-1-0
పెసలు	33-0-0 33-5-0
ఉలువలు	22-0-0 22-8-0
నెల్లం	54-0-0 57-0-0
నెల్లబొన్నలు	30-0-0 34-0-0
మిరపకాయలు	270-0-0 325-0-0
ఉల్లిగడ్డ	8-0-0 10-8-0
చింతపండు	130-0-0 155-0-0
కుసుమలు	33-8-0 36-0-0
నువ్వులు	85-0-0 100-0-0
నెల్లనువ్వులు	49-0-0 49-8-0
ఇలాంటివలుకుచిన్నది (నంచి 1 కి)	
ఆముదాలు	38-10-0 39-0-0
పెద్ద కందిపప్పు	37-0-0 38-0-0
చిన్న కందిపప్పు	29-0-0 30-0-0
పెసరపప్పు	41-0-0 42-8-0
పెసరపప్పు	41-0-0 42-0-0
మినపపప్పు	54-0-0 55-0-0
శనగపిండి	34-0-0 34-8-0
16 రేట్ల మణుము	
పసియాలు	7-8-0
ఆవాలు నన్నవి	8-8-0 8-12-0
,, దొడ్డవి	7-4-0 7-8-0
మెంతులు	7-12-0 8-0-0
జీలకర్ర	4-8-0 5-0-0
40 రేట్ల మణుము	
నెయ్యి	120-0-0 130-0-0

బొంబాయి మార్కెటు

బొంబాయి జూన్ 8

రంగూన్ బియ్యం 1 కి	85-10-0
చౌకబి డా॥ 100 కి	157-15-0
పసుపు	58-4-0

ప్రత్యేకాంశము కలిగిన అంశాలు ప్రాయించినా మాకు పట్టినవర్కులు పంపవచ్చును. చెప్పించుకోవచ్చును.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, మే 8

ప్రారంభం	34.10
ముగింపు	34.30

హరిజనోద్ధరణకై అభ్యర్థన

భూబాబ్ నగర్, జూన్ 7

అమ్రాబాద్‌లో జరిగిన సభలో శ్రీ రామస్వామిగారు అస్పృశ్యతయొక్క నిర్మూలనమునూర్చి ఉపన్యసించారు. ప్రజలు పూర్వాచారాలను విడనాడాలనియు, హరిజనుల కివ్వబడిన బాధ్యతలను గుర్తించాలనియు వీరు అర్థించారు. ప్రజలు మనిషినుండి మనిషిని విడగొట్టు కట్టుబాట్లను గురించి ఆలోచించాలనియు అంటరాని తనాన్ని నిర్మూలించేందుకై ప్రయత్నం చేయాలనికూడ వీరు కోరారు. సభాధ్యక్షత వహించిన శ్రీ రామాచారిగారు మాట్లాడుతూ హరిజనులయొక్క అభివృద్ధిని ఆటంకపర్చు చర్యలకెవరునూ బానుకొనరాదని కోరారు. ఉదాహరణము హరిజనుల దేవాలయ ప్రవేశపు అడ్డంకులు వారు గ్రామ బావులలోని నీరునుపయోగింపరాదనిగల కట్టుబాట్లు మొదలైనవి నిర్మూలింప బడాలన్నారు. అంటరాని తనం నిర్మూలనకు ప్రజలు తక్కువ తరగతికి చెందినవారిపై ఆదరణగలిగి వారి ఔన్నత్యానికై పాటుపడాలనికూడ వీరు కోరారు.

(ఎ.ఎన్.ఎస్)

శ్రీ హనుమంతరావు

హయిద్రాబాద్, జూన్ 7

ఈనెల 14 వ తేదీనుండి శ్రీనగర్‌లో జరుగనున్న శాసనసభల కార్యదర్శులు మరియు స్పీకర్ల సమావేశంలో పాల్గొనడానికి హయిద్రాబాద్ శాసనసభా కార్యదర్శి యం. హనుమంతరావు నేడు కాశ్మీర్‌కు బయలుదేరాడు. (ఎ ఎన్.ఎస్)

ఆసఫియా హైస్కూలులో తెలుగు సెక్షన్

1954 జూన్ 16వ తేదీనుండి మలక్‌పేట ఆసఫియా హైస్కూలులో అయిదవ తరగతిలో తెలుగు సెక్షన్ ప్రారంభింపబడు దున్నది.

ఆర్థికాభ్యున్నతికి జాతీయాదాయం హెచ్చింపు

ప్లానింగ్ కమీషన్ చర్యలు గైకొంటుందని దేశ్‌ముఖ్

కర్నూలు, జూన్ 6

కేంద్రప్రభుత్వ ఆర్థిక శాఖామంత్రి శ్రీ చింతామణి ద్వారకానాథ్ దేశ్‌ముఖ్ నేడు సాయంత్రం కర్నూలు మునిసిపల్ కౌన్సిల్‌చేసిన సన్మానానికి సమాధానంచెబుతూ ప్లానింగ్ కమీషన్ మొదట ప్రధాన కర్తవ్యం దేశములో జాతీయాదాయాన్ని అభివృద్ధిచేయడమని చెప్పారు.

ప్లానింగు ప్రధానాశయం ప్రజలజీవనస్థాయిని హెచ్చించడమని అన్నివర్గాలూ ఆమోదించినట్లు శ్రీ దేశ్‌ముఖ్ అన్నారు.

తరువాత విషయం జాతీయాదాయంలోని ఎంతభాగాన్ని దేశం జాతీయాభివృద్ధి కృషిలో వినియోగించగలదనేది.

పురోగమించిన దేశాలలో అది 25 శతివరకూకూడా ఉంటుంది. ఇంకా కొన్ని దేశాలలో ఆ సంఖ్యకూడ మించిపోతుంది.

భారతదేశం జాతీయాదాయంలో 5నుండి 7 శతివరకు మాత్రమే కేటాయించబడుతున్నది. దీనికి కారణం ఏమంటే ప్రజలు చాలతక్కువమొత్తాన్నే మిగల్చగలరు, దానిలో జాతీయాభివృద్ధి కార్యక్రమానికి యివ్వ లిగేది చాలతక్కువగా ఉండటం అందువలన ప్లానింగుకమీషను కర్తవ్యం జాతీయాదాయాన్ని అభివృద్ధివరచడం.

నక్రమంగా పథకం వేసీదాన్ని చురుగ్గా అమలుజరిపితే 1970నాటికి జాతీయాదాయం రెట్టింపు కాగలదని ఆయన ఆశాభావం ప్రకటించారు. అప్పుడు భారతదేశం జాతీయాభివృద్ధికి 20శతిని వెచ్చించగలదు.

ఇతరదేశాలలోని ఆర్థికాభివృద్ధిని పరిశీలిస్తే జాతీయాభివృద్ధికి ప్లానింగు కమీషన్ నిర్ణయించి నగడువు చాల యొక్కువ కాదని తెలుస్తుంది.

యంత్రాలు లేకుండా మనుష్యులే పనిచేసేటట్లయితే ఉత్పత్తి రేటుచాల తక్కువగాఉంటుంది. అందువలన కొంతపారిశ్రామికం యిమిడిన్న ప్రణాళికను రూపొందించాము.

లోటుబడ్జెటులను ప్రస్తావించి కొంతవరిమితిని మించినతత్వాన్ని ఆశయం యెరిత్ పళంపాపాత్రంగా ఉన్నా అది పోత్సహించ దగినదికాదు. ఈ పరిమితిని ఆర్థికనిపుణులుకూడ నిర్ణయించలేదు. భారతప్రభుత్వం దానిని చేయడానికి ప్రయత్నిస్తున్నది. అందువలన భారతప్రభుత్వం 70 కోట్ల లోటుతో ప్రారంభించి తర్వాత 140 కోట్లకు హెచ్చించింది. ఇప్పుడు 250 కు నిర్ణయించింది. లోటుబడ్జెటులోగల చాల ప్రమాదాలను ఆర్థికమంత్రి పరిశీలించాలి.

కుటీర పరిశ్రమలు

ఎగుమతి విధానం పరిశీలన

న్యూఢిల్లీ, జూన్ 7

రాంచీలో జూన్ 14,15,తేదీలలో జరుగనున్న అఖిలభారత కుటీర పరిశ్రమల సంఘ సమావేశంలో రాష్ట్రప్రభుత్వాలప్రతినిధులు,ప్రముఖసంస్థల ప్రతినిధులు పాల్గొననున్నారు. అది నాలుగవ వార్షికసమావేశం, ఆ తేదీలలోనే కుటీరపరిశ్రమల ఉత్పత్తులను మార్కెటుచేసే విషయమై పరిశీలన జరపడానికి ఒకసమావేశం ఏర్పాటు చేయబడింది. కుటీరపరిశ్రమల ఉత్పత్తులను ఎగుమతిచేస్తున్న వాణిజ్య సంస్థలు,రాష్ట్రప్రభుత్వాలు కొన్నిప్రమాణాలు నిర్ణయించడంలో సహకరించడానికి తీసుకోదగిన చర్యలు ఆసమావేశంలో నిర్ణయించబడతాయి.

అఖిలభారత కుటీరపరిశ్రమల సంఘంవారు జూన్ 20, 21 తేదీలలో శ్రీనగర్‌లో అఖిలభారత కుటీర పరిశ్రమల ప్రదర్శనాన్ని ఏర్పాటుచేస్తున్నారు. తొలిసారిగా కుటీరపరిశ్రమల ఉత్పత్తుల ఎగుమతి సౌకర్యాలను పరిశీలన కార్యాలయాన్ని కూడా ఆప్రదర్శనంలో ఏర్పాటుచేస్తున్నారు.

ఇల్లుకూలి ఒకని మృతి

హైద్రాబాద్, జూన్ 7

ఈఉదయం హైద్రాబాద్‌నగరంలో చార్‌కమాన్ ప్రాంతంలోగల ఒక పురాతన గృహం కూలి ఒక వ్యక్తి చనిపోయాడు. మరొకరికి తీవ్రంగా గాయాలు తగలాయి. ప్రమాదంజరిగిన స్థలాన్ని మేయర్ శ్రీ భరణీధరనంద్రీ మున్నగువారు పరిశీలించారు.

హైద్రాబాద్ ప్రెస్ వర్కర్ల మహాసభ

తొలిసమావేశ ప్రారంభం

హయిద్రాబాద్, జూన్ 6

శ్రీయుతులు కె. దుర్గయ్య యస్. రామనాథం ఎం. ఎల్. ఏ. కె. రామస్వామి, జి. రామస్వామి గారల అధ్యక్షతన హయిద్రాబాద్‌రాష్ట్ర ప్రెస్ వర్కర్ల యూనియన్ ప్రథమమహాసభ ప్రతాపగార్డీకోటీలో ప్రారంభమయినది.

ఆంధ్రరాష్ట్ర ప్రెస్‌వర్కర్ల యూనియన్ అధ్యక్షుడు బనిసెట్టి అప్పారావు ఈ మహాసభలో మాట్లాడుతూ,ప్రెస్ వర్కర్లు యజమానులవల్లను వివిధ సంస్థల అధిపతులవల్లను దోపిడిచేయబడుతున్నారని ప్రజలలో విద్యా విజ్ఞాన వ్యాప్తికి పత్రికలు ప్రబలసాధనమని వివిధవ్రజలను జాతులను ఇవి సన్నిహితం చేస్తున్నవని అందువల్ల ప్రజలు పత్రికలకు ఋణపడివున్నారనిఅన్నారు

ప్రెస్‌వర్కర్లు తమ సంస్థల అభివృద్ధికి వాటిని నజీవంగా వుంచడానికి మేనేజిమెంట్లతో ఏకీభవించాలనిఅర్థించారు.

హయిద్రాబాద్ ప్రెస్ వర్కర్ల యూనియన్ కార్యదర్శి అజాజ్ బంద్‌అలీ గత సంవత్సరపు నివేదికను చదివారు. ఎ. ఎన్ ఎస్

భూదానఉద్యమం

హయిద్రాబాదు, జూన్ 7

రాష్ట్రభూదాన యజ్ఞసమితిసభ్యులయిన శ్రీ చుండి జగన్నాథంగారు, భూదానవిరాళాలకై సిరిసిల్లతాలూకాలో పర్యటించారు. వీరు ముసాబాద్ పరిసరప్రాంతాలలో భూ విరాళాల్ని సేకరించారు. వీరివెంట జి. రాజేశ్వరరావ్, జి. నరసింగరావులు కూడ పర్యటించివచ్చారు. వీరిపర్యటన మే 28నుండి జూన్ 4వరకు జరిగింది. ఈ కార్యక్రమంలో వసూలైనభూమి 70 యకరాల 23గుంటలు, 70యకరములు సేకరింపబడినదనువార్త ముందుగానే తెలుపబడినది.

ఈప్రాంతంలోభూమిధరలు ఎక్కువగా నున్నవని చెప్పవచ్చును. కొన్ని ప్రాంతాలలో కొద్దిమాత్రపు భూములుగల భూస్వాములు ఈ ఉద్యమంలో ఉత్సాహంతో పాల్గొనలేకపోయారు. మరికొన్ని ప్రాంతాలలో కొంతమంది ఈఉద్యమంతో పూర్తిగ సహకరించి ముందుగానే భూమివిరాళాల నిచ్చారు

ఈ ప్రాంతాలలో కాంగ్రెసు, సోషలిస్టునాయకులు మరియు వర్కర్ల కార్యకలాపాలు ప్రశంసాపాత్రంగా నున్నవి.

శ్రీ జగన్నాథంగారు తమ కార్యక్రమాల్ని ముగించుకొని జూన్ 4న హయిద్రాబాద్ తిరిగివచ్చారు.

ఎ. ఎన్. ఎస్.

రైల్వే ఆదాయం

వేరుచేయడానికి ప్రత్యేక సంఘ నియామకం

ఇండియాప్రభుత్వం జనరల్ ఆదాయంనుంచి రైల్వేఆదాయాన్ని వేరు చేయడానికి నియమించబడిన ప్రత్యేక సంఘంలో ఈ క్రిందిసభ్యులు నియమించబడారు.

లోక్‌సభనుంచి శ్రీ యమ్. అనంతశయనం అయ్యంగార్ (అధ్యక్షులు), శ్రీ బి. రామచంద్రారెడ్డి శ్రీకె.ఆనందనంబియార్, శ్రీ సి. డి. దేశముఖ్, శ్రీ ఆర్. వెంకట్రామన్, శ్రీబసంత్ కుమార్, శ్రీ సత్యేంద్ర నారాయణ సిన్హా, శ్రీనాగేశ్వరప్రసాద్ సిన్హా, శ్రీ నరేంద్రనాథవాసీ, శ్రీ రామ్ శరణ్, సర్దార్ లాల్‌సింగ్, శ్రీతుల కిలాచంద్,

రాజ్యసభనుంచి: శ్రీలాల్ బహదూర్ శాస్త్రి, శ్రీ ఆర్. యమ్. దేశముఖ్, శ్రీబి. సి. ఘోష్, శ్రీగోపీనాథసింగ్, టి. వి- కమలస్వామి, శ్రీ ఒబీదుల్లా సాహెబ్.

తూర్పు పాకిస్థాన్‌లో గవర్నర్ పాలన

సుహర్వర్దీ విమర్శ

కరాచి, జూన్ 5

జిన్నాఅవామీలీగ్ నాయకుడు హెచ్. ఎస్. సుహర్వర్దీ నేడు ఒక ప్రకటనలో తూర్పుపాకిస్థాన్‌లో 92 వ సెక్షన్‌ను అమలుపరచడాన్ని విమర్శించారు.దీనిని అమలుపరచడానికి తగిన కారణాలు లేవని రాష్ట్రంలో ఖర్చుచబడిన గవర్నర్ పరిపాలన త్వరలో అంతమొందించబడాలని కోరారు. (యు.పి.ఐ.)

ఉస్మానియా సమస్య వాయిదా వేయాలి

(1 వ పేజి తరవాయి)

ముఖ్య మయినదని హయిదరాబాద్ రాష్ట్ర భవిష్యత్తు నిర్ణీతంగా లేదని దేశపాండే అన్నారు. అందువలన ఇలాంటి సమస్యను భవిష్యత్తులో మంచి వాతావరణంలో చర్చించవచ్చునని తాను అభిప్రాయపడుతున్నానన్నారు. రాష్ట్రాల పునర్నిర్మాణ కమిషన్ నివేదికకొరకు వేచి ఉండాలి.

ప్రజలు ఉస్మానియాను హిందీవిశ్వవిద్యాలయంచేయాలనే భారతప్రభుత్వ సంకల్పాన్ని వ్యతిరేకిస్తున్నారని ఆ కార్యక్రమం ప్రజాస్వామ్య వ్యతిరేకం, నియంతృత్వమనిఆయనన్నారు. శాసనసభ్యులు తమకు ఓటు స్వేచ్ఛ ఉంటే ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా ఓటుచేయగలరన్నారు. ఒక వర్గపు ప్రజల్ని రక్షించడానికి వారిభాషను కాపాడడానికి ఈమార్పు నరియైనది కాదు. భవిష్యత్ యేర్పాటులో కూడ మైనారిటీలహక్కులు భద్రంగా ఉంటాయి.

హయిద్రాబాద్ మాజీమేయర్ ఆంధ్రమహాసభ శ్రీ మాడపాటి హనుమంతరావుగారు యీ తీర్మానాన్ని గట్టిగా బలపరుస్తూ దానికి ఒకచిన్న సవరణ సూచించారు. అది ఆమోదించబడింది.

హయిద్రాబాద్ ల్యాండ్ కమిషన్ అధ్యక్షుడు శ్రీ మందుముల నర్సింగరావు, ఎంఎల్.ఏ., తీర్మానాన్నివ్యతిరేకిస్తూ విశ్వవిద్యాలయమార్పు ప్రాంతీయ భాషలను నిర్లక్ష్యంచేయడంకాదని వాదించారు. ఆంధ్రులకు, మహారాష్ట్రులకు, కన్నడిగులకు స్వంతవిశ్వవిద్యాలయాలు ఉండటంవలన ప్రాంతీయ భాషలఅభివృద్ధి ఉస్మానియా విశ్వ విద్యాలయంపై ఆధారపడితేనే కూడ బాధించారు. హిందీవిశ్వవిద్యాలయంగా మార్చడాన్ని సమర్థిస్తూ రాష్ట్ర పరిస్థితులు, సంస్కృతి, భాషదృష్ట్యా ఈమార్పును చేయడం చాల తేలికని అభిప్రాయపడినారు. నాందేడు, వరంగల్‌లోనికళాశాలలు ప్రాంతీయ విశ్వవిద్యాలయాకు అనుబంధించవచ్చునన్నారు

కల్నల్ డా॥ కె. ఎన్. నాథ్ మంత్రులు నర్సింగరావు తీర్మానాన్ని బలపరుస్తూ హిందీ క్షేత్ర భాష అని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఛాన్సలరుగా దేవనాగరి లిపిలోని హిందీభాష నా భాష గావాలని సేర్కొనబడిందని అన్నాయి. వాయిదా వేయరాదని, ఈ ప్రశ్నను రాష్ట్రాల పునర్నిర్మాణం మిశ్రితం చేయరాదని వాదించారు. ఈ సమస్యలో రెండుభాగాలున్నారు. ఒకటి కేంద్ర ఆధీనంలోనికి మార్చడం రెండుతత్ఫలితంగా సర్దుబాటులో చేయడం, దక్షిణదేశంలో హిందీ వ్యాపకానికి కేంద్రానికి ఒక ప్రదేశం కావాలి. హయిద్రాబాద్ ప్రజలు హిందీని మీడియంగా వ్యతిరేకించకుంటే ఈమార్పిడి వాయిదా వేయవలసిన అవసరం లేదు. ఆయా కళాశాలలో తదితరప్రశ్నల్ని నిర్ణయించడానికి అనేక కమిటీలను వేయాలి.

శ్రీ ఎస్. ఎస్. బారలింగేతీర్మానాన్ని వ్యతిరేకిస్తూ కొన్ని సంవత్సరాలవరకు ఇంగ్లీషును విశ్వవిద్యాలయములో నిలపాలన్నారు.

డా॥ హమీద్ అమీర్ అలీఖాన్ విశ్వవిద్యాలయాన్ని కేంద్రం తీసుకొంటే నష్టపరిహారంయివ్వాలన్నారు.

ఆచార్య గుండవల్లి లక్ష్మీరంజనం ప్రసంగిస్తూ భారత ప్రభుత్వ ఉస్మానియా విశ్వ విద్యాలయాన్ని తీసుకొని ప్రాంతీయ భాషల అభివృద్ధికృషిచేస్తే అభిప్రాయభేదాలకు తావు ఉండేది కాదన్నారు.

డా॥ నాయిర్ తదితరులు కూడ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ ఇది సమయం కాదన్నారు.

ప్రొ॥ వెంకటాచారిఉస్మానియాను కేంద్ర హిందీ విశ్వవిద్యాలయంగా మార్చే ఆలోచననే వ్యతిరేకించారు. ఇప్పుడు ఉర్దూనుండి ఇంగ్లీషుకుమార్చబడిందని, తిరిగి ఇంగ్లీషును విడిచి హిందీని తీసుకొంటే అదే యిబ్బందని ఎదుర్కోవలసి వస్తుందని అన్నారు.

డా॥ రావాడ సత్యనారాయణ మాట్లాడుచు ఉస్మానియాను కేంద్రం తీసుకొనరాదన్నారు.

డా॥ భగవంతంగారు చర్చను సమీక్షిస్తూ శ్రీగను, దేశపాండే గారలు రాజకీయ, విద్యాసమస్యల్ని చిక్కుగా మిశ్రితం చేశారన్నారు. ఈసమస్య కేవలం విద్యావిషయకమైనదిగాన ప్రస్తుత పరిస్థితిలో ఎందుకు చర్చించరాదో తనకు తెలియడం లేదన్నారు.

శ్రీగను చర్చకు సమాధానమిచ్చి ఈ తీర్మానంపై ఓటింగ్ జరగాలన్నారు.

హైద్రాబాద్ వార్తాపత్రికా సంపాదకుల సంఘం

నూతన అధ్యక్ష కార్యవర్గం ఎన్నిక

హైదరాబాద్, జూన్ 7

హైదరాబాద్ వార్తాపత్రికా సంపాదకుల వార్షిక సమావేశ 'నియాసత్' పత్రికా భవనంలో జరిగింది. ఈ సభకు ముషీర్-ఎ-దక్కన్ సంపాదకులైన శ్రీ వాసుదేవ్ రావ్‌గారు అధ్యక్షులుగ నెన్నుకోబడారు.

డయిలీ మిలాప్ మేనేజింగ్ ఎడిటర్ శ్రీ. యుద్ధవీర్ మరియు 'సంయుక్త-మహారాష్ట్ర' వార పత్రికా సంపాదకులు శ్రీ వి. డి. దేశ్‌పాండే గార్లు ఉపాధ్యక్షులుగ నెన్నుకోబడ్డారు. 'అవ్వామ్' పత్రికా సంపాదకులు శ్రీ నయ్యద్ అక్తర్ హుస్సేన్ గారు జనరల్ సెక్రటరీగా ఎన్నికైరి.

"లిబర్టీ" పత్రికా సంపాదకులు నూఫవరావ్ అన్వారి "గోలకొండ" పత్రిక సంపాదకులు శ్రీ నరోత్తమ రెడ్డిగారు, "డైయిలీ న్యూస్" సంపాదకులు శ్రీ ఎమ్. ఆర్. చారిగారు; "రహ్‌నుమా -యె- దక్కన్" సంపాదకులు శ్రీ మంజూర్ హుస్సేన్‌గారు "నియాసత్" సంపాదకులు శ్రీ అబిదలీఖాన్, శ్రీ ఆర్.జి. జాగీర్‌దార్ "ప్రజ" సంపాదకులూ, "దక్కన్ న్యూస్" సంపాదకులు శ్రీ మహమ్మద్ బేగ్ మరియు "పంచాయత్" సంపాదకులు శ్రీ గురుచరణ్‌దాస్ సెక్సేన గార్లు.

పదవీవిరమణ గావించుచున్న జనరల్ సెక్రటరీ శ్రీ అబిద్ ఆలీఖాన్‌గారు మాట్లాడుతూ, యిదివరలో యీసమావేశం జయించిన కొన్ని ముఖ్య విషయాలను వివరించి చెప్పారు. ఈసమావేశంయొక్క కృషిద్వారానే ప్రభుత్వమువారు యిప్పటి ప్రెస్‌సలహాకమిటీని పునరుద్ధరించినదని వీరన్నారు. వారు ఈ సమావేశంలో మాట్లాడుతూ శ్రీ గోపాల్‌రావ్ ఎక్బోటే, విద్యాశాఖామంత్రులు సెల్ఫు గవర్నమెంట్ మంత్రిగారు, పత్రికా విలేఖరుల పిల్లలకు, ప్రభుత్వ పాఠశాలలో స్కాలర్‌షిప్ యిచ్చువిషయమై ఆలోచిస్తానని హామీ నిచ్చారు. ఈ సంఘ భవననిర్మాణానికై తగిన స్థలాన్నికూడ సమకూర్చగలనని మంత్రిగారు హామీనిచ్చినారు.

తరువాత పదవీవిరమణ చేస్తున్న అధ్యక్షులు శ్రీ నూఫవరావ్ అన్వారిగారు పుష్పవర్షమునూ, సమావేశం యిదివరలో గావించిన కృషిని గురించి వివరించి చెప్పారు. శ్రీ వాసుదేవరావ్ గారు అధ్యక్షులుగ ఎన్నికైనందులకు వారినభినందించారు. వారిపదవీకృషిలో పూర్తిగా సహకరిస్తానని కూడ అన్వారి గారన్నారు.

(ఎ-ఎన్- ఎస్)

పునరావాస మంత్రిత్వ శాఖల రద్దు కూడదు

కాశ్మీర్ ప్రధాని హెచ్చరిక

శ్రీనగర్, జూన్ 7

శరణార్థుల పునరావాస కార్యక్రమం సాధ్యమైనంత త్వరలోముగియాలనీ త్వరలోనే రాష్ట్రాల్లోను కేంద్రంలోను పునరావాస శాఖలు రద్దుపరచబడాలనీ నేడు పునరావాసశాఖా మంత్రుల సమావేశాన్ని ప్రారంభిస్తూ కేంద్రమంత్రి శ్రీ అజిత్‌ప్రసాద్ జైన్ అన్నారు. దీఫ్ సెటిల్మెంట్ కమీషనర్ల సంస్థలు పెరిగిపోతున్నందున నష్టపరిహార స్కీముకు రాష్ట్రాల సహాయాన్ని ఆయన అర్థించారు. కాందిశీక ఆస్తిసమస్యపై పాకిస్థాన్‌తో చర్చలు విఫలించాయనీ పునరావాస కార్యక్రమం క్రమేపీ సాగుతున్నందున చిటచివరి శరణార్థికి కూడా లాభం కలిగేట్లు అందరూ సమర్థవంతంగా పని చేయాలనీ ఆయన కోరారు.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్‌లో శరణార్థుల సమస్య ను ఎక్కువమంది సరిగా అర్థం చేసుకోడం లేదనీ అక్కడి శరణార్థులు మానసికంగా ఎక్కువ నష్టపోయారనీ వారిని వారి కర్మకు వదలరాదనీ అన్నారు. వారుజీవితంమీద ఆశవదులుకోలేదనీ కాని పునరావాస కార్యక్రమం బహుక్రమతో కూడిన పెద్దపనిని అనీ ఆయన అన్నారు. తూర్పు బెంగాల్ శరణార్థుల విషయం ఎక్కువ శ్రద్ధ చూపాలని ఆయన అన్నారు.

కాశ్మీర్ ప్రధాని బక్షీగులాం మహమద్ మాటాడుతూ పునరావాసశాఖలు రద్దయితే అందులోని ఉద్యోగుల పునరావాస సమస్య ఎదురౌతుందని ఘోల్తో వినిపించారు. పునరావాస మంత్రిత్వ శాఖలకృషినాయన ఉగ్గడిస్తూ తొందరపడి వాటి ని రద్దుచేయరాదనీ అవి చేయాల్సినపని ఇంకా ఉందనీ హెచ్చరించారు.

రైల్వే బ్రిడ్జిమీద నీటిలో దూకిన పోటసారులు

నిజామాబాద్, జూన్ 7

కోలాస్పూర్ గ్రామానికి చెందిన రామయ్య దేవయ్యఅను నాతనిని జూన్ 3 వ తేదీసాయంత్రం కోర్కాక వద్ద ఎవరో గుండాలు కత్తితోపొడిచి చంపారని తెలియవచ్చింది. జూన్ 3 వ తేదీరాత్రి బానర్ రైల్వేబ్రిడ్జిమీద నడుస్తున్న యిద్దరువ్యక్తులు ఎదురుగా ఒక రైలింజను వస్తున్నందున ప్రాణాపాయంనుండి తప్పించుకోడంకోసం బ్రిడ్జిమీదనుండి నీళ్ళలోకి దూకారు. వారికి గాయాలుతగులగా ఆసుపత్రిలో చేర్చబడ్డారు.

వైస్-ఛాన్సలర్ కూడ ఓటింగ్ జరగాలన్నారు. శ్రీ గను ఓటింగ్ రహస్య బ్యాలట్‌ద్వారా జరగాలన్నారు. శ్రీ దేశ్‌పాండే ఈసూచనను బలపరిచారు. కాని వైస్-చాన్సలర్ ఆ సూచనను త్రోసివేస్తూ అది విద్యాసంస్థ నిబంధనలకు విరుద్ధమన్నారు. తరువాతతీర్మానం ఓటుకు పెట్టబడి ఆమోదించబడింది.

ఇండియా ప్రభుత్వం,

రీజినల్ ఏంప్లాయ్‌మెంటు ఎక్ఛేంజి
సైఫాబాదు, హైద్రాబాదు-దక్కన్.

అడ్వర్టయిజ్‌మెంటు

తా॥ జూన్ 5, 1954.

హైద్రాబాదు ప్రభుత్వం డెవలప్మెంటు కమీషనరు క్రింద 39 సోషియల్ ఏజుకేషన్ ఆర్గనైజర్ల పదవులకు స్త్రీ, పురుష అభ్యర్థులనుంచి దరఖాస్తులు ఆహ్వానింపబడుతున్నవి. ఈ క్రింది షరతులు పూర్తిచేయు అభ్యర్థులు తమ డిగ్రీ, మన్సబ్‌దారి, ముల్కీ, నిమ్నజాతులు మున్నగు ఇతర సర్టిఫికెటు కాపీలతోసహా నిర్ణీతదరఖాస్తుఫారములను ఈ క్రింది అధికారి జూన్ 16, 1954 తేదీ లోగా పంపవలెను. నిర్ణీతఫారాలు హైద్రాబాదు దక్కన్, సైఫాబాదు లోని రిజినల్ ఎంప్లాయ్‌మెంటు ఎక్ఛేంజీ యొక్క ఎన్క్వాయిరీ కౌంటర్‌నుంచి ఆఫీసు పనిచేయురోజులలో ఎప్పుడైనా పొందవచ్చును. ఎన్నుకోబడిన అభ్యర్థులు 1954 జూన్ 18 వ తేదీన సికింద్రాబాదులో ఒక కమిటీచే ఇంటర్వ్యూ చేయబడుతారు.

యోగ్యతలు:-

1, గుర్తింపబడిన యూనివర్శిటీనుంచి డిగ్రీ ఎక్జామినేషన్ పాసు అయి వుండవలెను. సాంఘీకరంగంలో కానీ లేక సాంఘికవిద్యలో గా 5 ఏండ్ల అనుభవంగల దరఖాస్తుదారులకు విద్యాయోగ్యతలపరతు సడలింపబడుతుంది.

2. 15 ఏండ్లకుమించి హైద్రాబాదు రాష్ట్రంలో నివసించియుండవలెను.

3. సాంస్కృతిక కార్యకలాపాలలో (సంగీతము, నాట్యకళ జానపద గీతాలలో) ప్రవేశంఉండవలెను.

4. తెలుగు, కన్నడం, మరాటీ ఈ ప్రాంతీయభాషలలో ప్రావీణ్యత దానిలో ప్రావీణ్యంఉండి, ఉపన్యాసములు ఇవ్వడం, స్త్రీయినింగుకార్యక్రమం నడపడం, ప్రాంతీయభాషలలో బోధించుటకు సామర్థ్యంకలిగి యుండవలెను.

ఎన్నుకోబడిన అభ్యర్థులు, తాము సర్వీసులో చేరిన తేదీనుంచి రెండేండ్లవరకు ఈ శాఖకు విడిచిపెట్టము అని రెండు జమానతులతో పాటు బాండు వ్రాసి ఇవ్వవలసిఉంటారు. ఎన్నుకోబడిన వెంటనే వారు డెవలప్మెంటు బ్లాకులతో చేరుటకు సిద్ధముగాఉండవలెను. ఆట్టివారు 5 నెలల కొరకు తమ శిక్షణకొరకు సికింద్రానికి పంపబడుతారు.

హైద్రాబాదు ప్రభుత్వం నుంచి రిటైరుచేయబడిన ఉద్యోగులకు వారు పై షరతులను పూర్తి చేసినట్లయినవారికి ప్రాధాన్యతఇవ్వబడుతుంది.

సోషియల్ ఎజుకేషన్ ఆర్గనైజర్ల కల్దారు రూ. 80-200 స్కేలులో నియమించబడుతారు. మాములు అలవెన్సులు కూడా ఇవ్వబడుతాయి. పరభద్రులకు నెలకు కల్దారు రూ. 120/- ల నుంచి ప్రారంభవేతనం ఇవ్వబడుతుంది.

(కె, కె. రావు.)
రీజినల్ ఎంప్లాయ్‌మెంటు ఆఫీసరు

టెండరు ప్రకటన

ఈ దిగువ పనుల మరమ్మత్తునిమిత్తం క్రింద తెలిపినప్రకారం సీలువేసిన టెండర్లు కోరబడుతున్నవి. టెండర్లు 15-6-54 తేదీ మధ్యాహ్నం 1 గంటవరకు అంగీకరింపబడును. ఈ టెండర్లు కచేరీ పనిచేయు రోజులలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 4-30 గంటలవరకు స్వీకరింపబడును. వచ్చిన టెండర్లు కంట్రాక్టర్ల వారి ఏజంట్ల సమక్షమున అదేతేదీన అనగా 15-6-54 మధ్యాహ్నం 1 గంటకు విప్పబడును.

క్రమ సంఖ్య	పనిపేరు	ఎస్టిమేటు ఐ. జి. రూ.	కంట్రాక్టు ఐ. జి. రూ.	ధరావతు	
1.	ఈదులవాగు ప్రాజెక్టు మధిర తాలూకా, వరంగల్ జిల్లా.	9,85,715	6,75,429	10,500	ఒక సంవత్సరాలు
2.	రెస్టోరింగ్ చింతలచెరువు గోపాల్‌పేట, మధిర తాలూకా, వరంగల్ జిల్లా.	7,42,330	6,68,602	13,373	ఒక సంవత్సరం

టెండర్లు ఇవ్వవలసిన కంట్రాక్టర్లు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెటుతోసహా టెండర్లు ఇవ్వవలయును. పైన పేర్కొనబడిన పనులవిషయమై కావలసిన వివరములు ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్ పి.డబ్ల్యు.డి. ఐ. బి ఆఫీసులో తెలుసుకొనగలరు.

(ఎ) తరగతి రిజిస్టర్డు కంట్రాక్టర్ల టెండర్లు మాత్రమేస్వీకరింపబడును-

ఎం. సుభాన్ ఖాన్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్, పి, డబ్ల్యు. డి. ఐ. బి. వరంగల్.

నేటి రాత్రి నేటి రాత్రి
అందమైన గేవాకలర్‌లో.
పి. యన్. ఫిలిమ్స్ వారి
'ది ప్రిజనర్ ఆఫ్ గోల్కొండ'
తారలు:- బినారాయ్, ప్రేమ్‌నాథ్, హీరాలాల్, రాజేంద్రనాథ్, ఓంప్రకాశ్.
ప్రభాత్ మినర్వా
హయిద్రాబాదు. సికింద్రాబాదు.
నేడు 2 ఆటలు: 6-30, 9-30 గంటలకు.
అడ్వాన్సుబుకింగ్:- ప్రభాత్ టాకీస్ వద్ద ఐ. జి. రు. 1-8-0, 2-0-0, 2-12-0
తరగతుల టిక్కెట్లు ఉ॥ 11